శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

## మరలా ఘాటెక్కిన కూరగాయలు



**కోవూరు, నవంబరు5ప్రభాతవార్త :** జిల్లాలో ఇటీవల కాలం వరకు తగ్గుముఖంలో ఉన్న కూరగాయల ధరలు మరలా ఆకాశాన్నంటాయి. గతంలో 200 రూపాయలు వరకు ధర పలికిన టొమాటో కిలో ధర ప్రస్తుతం ఇటీవల కాలంలో తగ్గి మరలా కిలో 40 నుంచి 50 రూపాయల వరకు పెరిగింది. వీటితో పాటు తగ్గుముఖంలో ఉన్న పచ్చిమిర్చి, బీనిస్, క్యారెట్ ధరలు కూడా విపరీతంగా పెరిగిపోవడంతో సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. కనీసం పచ్చడి మెతుకులు తిందామన్నా కిలో పచ్చి మిరపకాయలు 40 రూపాయలు ఉండడంతో వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

– ఘాటెక్కిన ఉల్లి మార్కెట్‌లో ఇటీవల కాలం వరకు రూ. 100కు 6నుంచి 7 కిలోలు ఇచ్చిన ఉల్లి ధరలు ప్రస్తుతం మరింత ఘాటెక్కాయి. మార్కెట్‌లో కిలో ఉల్లి ధర రూ.70 నుంచి 80 పలుకుతుంది. ప్రస్తుతం ఏ కూర చేయాలన్నా ఉల్లి , టొమాటో తప్పనిసరి కావడంతో సామాన్య ప్రజానీకం బెంబేలెత్తుతున్నారు. రానున్న రోజుల్లో ఉల్లి ర కిలో రూ. 100కు పోయినా ఆశ్చర్యపోవాల్సిన అవసరం లేదని వ్యాపారస్తులు పేర్కొంటున్నారు. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి ధరలను అదుపు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## ఉదయగిరిలో వర్షం...మురుగునీరు బీభత్సం



**ఉదయగిరి,నవంబర్5,ప్రభాతవార్త** మండల కేంద్రమైన ఉదయగిరిలో దాదాపు 2గంటల పాటు కురిసిన వర్షానికి ప్రజలు తీవ్ర ఇబ్బం దులకు గురైయ్యారు.చిన్నపాటి వర్షానికే ఎమ్ఆర్‌వో కార్యాలయం,బస్టాండ్ సెం టర్ అడుగులోతు నీరు చేరి వాహన దారుల రాక పోకలకు ఇబ్బంది కలిగించాయి.మురుగు కా లువల నుండి చెత్త,మురుగు నీరు రోడ్లపైకి చేరి దుర్గంధబరితమైన వాసనతో ప్రజలను అసౌకర్యానికి గురిచేశాయి.సరైన డ్రైనేజీ కాలు వలు లేక ఉన్న కాలువలను ఆక్రమించి కొంత మంది బిల్డింగ్‌లు కట్టడం ద్వారా ఇలాంటిపరిస్థితి వచ్చిందని పంచాయతీ అనుమతులు లేని చాలా బిల్డింగ్‌లు ఉదయగిరిలో సరైన డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేసుకోకుండా ఉండటం వల్ల కురిసిన వర్షపు నీరుకొన్ని ఇళ్ల లోకి కూడా చేరుతున్నాయని ప్రజలు వాపో యారు.యాధవ వీధి,మెయిన్‌రోడ్డు, బాలా జీన గర్,క్రిస్టియన్‌పాలెం,సినిమాహాల్ రోడ్లలో మురుగునీరు,చెత్త ఎక్కడికక్కడ పేరుకునిపోయి ప్రజలకు ఇబ్బంది కరంగా మారిందని ప్రతి వర్షాకాలం ఎదురైనప్పటికీ కంటి తుడుపు చర్యలుగా 1,2 రోజులు హడావుడి చేసే పంచాయతీ కార్యాలయం తర్వాత పట్టించుకోకపోవడం ప్రజల పాలిట శాపంగా మారిందని తెలిపారు. ఇకమీదట నైనా పంచాయతీ కార్యాలయం సిబ్బంది తగిన చర్యలు తీసుకుని మురుగు నల్లలు ఎక్కడికక్కడ శుభ్రం చేయించి నీరు బయటకు పోయే వ్యవస్థను తయారు చేయాలని వారు ఈ సందర్భంగా కోరారు.

## గ్రామాల అభివృద్ధి సంక్షేమమే ద్యేయంగా పనిచేస్తాం



కలువాయి నవంబర్ 5ప్రభాతవార్త గ్రామాల అభివృద్ధితోపాటు సంక్షేమమే ద్యేయంగా ముందడుగు వేస్తామని వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి తెలిపారు. కుల్లూరు సచివాలయం ,2 పరిధిలోని వెంకటరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం గడగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో పాల్గొన్న తిరుపతి జిల్లా వైఎసి అద్యక్షులు వెంకటగిరి నియోజకవర్గ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశానుసారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నవరత్నాల కార్యక్రమం ద్వారా రాష్ట్రంలో ప్రజలకు ఎన్నో సంక్షేమ పదకాలు అందించి వారు లాభసాటిగా అయ్యేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందన అన్నారు.గడపగడపకు తిరిగి ప్రజలకు అందిస్తున్న సంక్షేమపథకాలను క్షేత్రస్ధాయిలో తెలుసుకోవడం ఎమైనా సమస్యలు ఎదురైతే త్వరితగతిన సంబంధిత అధికారుల దృష్టికి తెలియపరచి పరిష్కరించడమే ద్యేయంగా

గడపగడపకు మన ప్రభుత్వం శ్రీకారం చుట్టడం జరిగిందని అన్నారు.రానున్న రోజులలో ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రత్యేక బృందాలు పనిచేసి రాష్ట్రంలో అన్ని విధాలా ప్రభుత్వం సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతాయని తెలిపారు.గ్రామానికి వచ్చిన ఆయనకు ప్రజాప్రతినిదులు ఘనంగా స్వాగతం పలికారు.ఈకార్యక్రమంలో కలువాయి జడ్‌పిటిసి ,జిల్లా పంచాయితీరాజ్ వింగ్ అద్యక్షులు బులగాకుల అనీల కుమార్‌రెడ్డి, మండల పార్టీ కన్వీనర్ మాకిరెడ్డి వెంకటకృష్ణారెడ్డి,ఎంపిపి ఆర్ లక్ష్మీదేవి,వైస్ ఎంపిపి పంగా పెంచల నరసారెడ్డి జెసిఎస్ మండల కన్వీనర్ మాదాస్ యజ్ఞపవన్, ఎంపిటిసి రాజమ్మ, పార్టీసీనియర్‌నాయకులు ఎం రోశిరెడ్డి,ఎన్ వెంకటేశ్వర్లు, వెంకటనరసయ్య, సుబ్బరాయు డు,కా ర్యకర్తలు, అధికారులు, సచివాలయ సిబ్బంది,వాలింటర్లు పాల్గొన్నారు.

## శరవేగంగా శ్రీసీతారామ మందిర నిర్మాణ పనులు



**కలువాయి నవంబర్ 5 ప్రభాతవార్త మండల** కేంద్రమైన కలువాయిలో బజారు వీధిలో ఉండే శ్రీసీతారామ మందిర ఆలయ నిర్మాణ పనులను నిర్వాహకులు శరవేగంగా కొనసాగిస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం నూతన ఆలయానికి సింహద్వారం గర్భగుడి ద్వారం ,గడప నిలుపు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్య్రమానికి మహిళలు పెద్దఎత్తున శ్రీరామనామస్మరణతో పూజలు నిర్వహించారు. ఆర్యవైశ్య కమీటి ఆద్వర్యంలో నిర్వహించే ఈకార్యక్రమాన్ని ఉద్దేశించి నిర్వాహకులు మాట్లాడుతు సుమారు 110 సంవత్సరాల క్రితం నేర్మించిన శ్రీసీతారామ మందిరం ప్రస్తుతం జీర్ణోర్దరణ చేస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా ఆలయ నిర్మణ పనులకు గాను కోటి రూపాయాలు వ్యయంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఆలయ నిర్మాణ పనులలో ప్రత్యేకించి రాతికట్టుడుతో పనులను నేర్మిస్తున్నట్లు వారు తెలిపారు. త్వరితిగతిని ఆలయ నిర్మాణ పనులు పూర్తి చేసి శ్రీసీతారామ ,లక్ష్మణ సమేత ఆంజనేయస్వామి వార్లను ప్రతిష్టించి భక్తులకు దర్శన బాగ్యాం కలిగించనున్నట్లు వారు తెలిపారు. అదే తరహాలో ప్రస్తుతం ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు స్వామి అమ్మవార్లకు పూజలు,ఉభయాల,భజనలు నిర్వహించడం విశేషం.

## అక్కరాజువారికండ్రికలో వివాదస్పద భూములను పరిశీలించిన జిల్లా కలెక్టర్

**బిట్రగుంట, నవంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం బోగోలు మేజర్ పంచాయతీ అక్కరాజువారికండ్రికలో ఆదివారం జిల్లా కలెక్టర్ హరినారాయణన్ పర్యటించారు. వివిధ సర్వే నెంబర్లకు సంబంధించిన సుమారు 85 ఎకరాల భూములను ఆయన క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. గత కొంతకాలంగా ఈ భూములకు కొందరు తమకు పట్టాలు వున్నాయని,మరి కొందరు ఈ భూములు అటవీశాఖకు చెందినవని వివిధ రకా ల ఆరోపణలు,ఫిర్యాదులు పరస్పరం చేసుకున్న నేపథ్యంలో ఆయన స్వయంగా కావలి ఆర్డీవోశీనానాయక్‌తో కలిసి వీటిని పరిశీలించారు. రెవెన్యూరికార్డులు,భూముల ముఖచిత్రాలు,ప్రస్తుతం ఈ భూములుసాగులో వున్నాయా అనేఅంశాలపై ఆయన ఈపర్యటనలో తహశీల్దార్‌హేమంత్‌కుమార్ ద్వారాసమాచారం తెలుసుకున్నారు.

# రైతులు ధైర్యంగా ఉండండి

### అన్ని విధాలా అండగా ఉంటాం
### మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి



నెల్లూరు సిటీ,నవంబర్5,ప్రభాతవార్త కేంద్ర డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారమే కరువు మండలాల ప్రకటన నీటి పారుదల శాఖ ఇచ్చే వివరాల ప్రకారం రబీలో 2023 ప్రత్యామ్నాయ ప్రణాళిక తయారు చేశాం,ఎలాంటి చర్యలు తీసుకోవాలో ప్రభుత్వం దృష్టి పెట్టడం జరిగింది.కరువు మండలాలను ప్రకటన విధానమే సరిగ్గా లేదని విమర్శలు చేస్తున్నారు.కరువు విధివిధానాలపై కేంద్ర ప్రభుత్వం సూచించిన డిజాస్టర్ మేనేజ్‌మెంట్ నిబంధనల ప్రకారమే ప్రకటించడం జరుగుతుంది.గతంలో సాధారణ వర్షపాతం ఎంత ఉండాలి?భూమిలో తేమ శాతం ఎంత ఉందో పరిగణలోకి తీసకుంటా రు. పంటవిస్తీర్ణం ఎంత ఉండేది,ఎంత తగ్గిందో పరిగణలోకి తీసుకుని డిజాస్టర్ మేనేజ్మెంట్,జిల్లా కలెక్టర్‌లు ఇచ్చిన నివేదకల ప్రకారం ప్రభుత్వ నియమ నిబంధనలు ప్రకారం 103కరవు మండలాలను ప్రకటించడం జరిగింది.

చంద్రబాబు హయాంలో కరువు విలయతాండం.అప్పుడు రైతులకు ఏమి మేలు చేశారో చెప్పి యాత్రలు చేయండి..... కరువు మండలాలపై టీడీపీ రాజకీయం చేస్తోంది. చంద్రబాబు సీఎంగా ఉన్న 14ఏళ్లు కరువు విలయతాండవం ఆడింది.కాబట్టి ఏదో విధంగా జగన్ పరిపాలనలో సాధారణ వర్షపాతం కన్నా తక్కువ వర్షపాతం వచ్చిందని.అయినా రైతాంగానికి ప్రభుత్వం సాయం చేస్తున్నా ఏదో విధంగా బురద చల్లాలని టీడీపీ ప్రయత్నిస్తోంది.తద్వారా రైతులకు ప్రభుత్వంపై రెచ్చగొట్టాలని దుర్మార్గమైన ఆలోచనకు టీడీపీ పూనుకుంది.ప్రభుత్వంపై బురద చల్లడానికి తెలుగు రైతుల స్టీరింగ్ కమిటీ పేరుతో పంటపొలాలు పరిశిలిస్తారట,చంద్రబాబు అధికారంలో ఉన్నప్పుడు ఆ రోజు వ్యవసాయశాఖ మంత్రులుగా పత్తిపాటి పుల్లారావు,సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి రైతులకు ఎం ఒగరబెట్టారో చెప్పి పర్యటిస్తే బావుటుందన్నారు.రైతురథాల పేరుతో దండుకోవడం,నీరు-చెట్టు పేరుతో దోచుకున్నారు.దళారులను,వ్యాపారస్తులను పెట్టి రైతులకు గిట్టుబాటు ధర లేకుండా నడ్డి విరిచారు.మీ విధానాలతో రైతులు నష్టపోయారు.మీ చేష్టలతో ప్రవర్తనతో నష్టపోయారన్నారు.ఖరీ ష్‌లో, రబీలో ఏ పంటలు వేస్తారు.ఏ కావుల కింద ఆయకట్టసాగు అవుతుందో తెలియన వ్యక్తి లోకేష్ కూడా వ్యవసాయంపై లేఖలు రాసారా,అసలు వ్యవసాయం,రైతుల సమస్యలపై లోకేష్‌కు అవగాహన ఉందా?ఎన్నికలు వస్తున్నాయని రైతులను రెచ్చగొట్టాలని ఓట్లు దండుకోవాలని దుర్మార్గమైన ఆలోచనతో లేకేష్,అచ్చెంనాయుడు లేఖలు రాశారు .1.13లక్షల రైతులకు 80శ్శాతం సబ్సిడీతో 29వేల క్వింటాళ్ల విత్తనాలు అందజేశారు.ఖరీష్‌లో సాధారణ వర్షపాతం 574.7 మి.మీ ఉంటే ఈ సారి 487.2 ఉందని దాదాపు 15శాతం తక్కువగా నమోదు అయ్యిందని,దీనివల్ల సాగు విస్తీర్ణం కొంతమేరకు కంది,రాగి,కొర్ర,జొన్న,మొక్కజొన్న,పొద్దుతిరుగుడు, తక్కువ పంటకాలం ఉండే వరిరకాలు ప్రోత్సహించాలని 1.13లక్షల రైతులకు 80శాతం సబ్సిడీలతో 26కోట్ల విలువైన 29వేల క్వింటాళ్ల విత్తనాలు సరఫరా చేశారు.రబీకి ప్రత్యామ్నాయ ప్రణాళిక సిద్ధం... రడీ కింద యాక్షన్ ప్లాన్ సిద్ధం చేశాం,రబీలోనూ తక్కువ వర్షపాతం నమోదు అవ్వడంతో పంటలు ఆలస్యంగా సాగుచేసే అవకాశం ఉంది.రైతాంగాన్ని 4మాసాల్లో పూర్తయ్యే వరి పంటలు వేసుకుమన్నారు.వరి నాటులు జనవరికి పూర్తి చేసుకుంటే మార్చి-ఏప్రిల్ నాటికి పంటచేతికి నేరుగా విత్తు చేసుకోమని చెప్పడం జరిగింది. కాలువ చివరి ప్రాంతాల్లో వరి కాకుండా ఇతర పంటలు వేసుకుమన్నాం,దీనికోసం రైతు భరోసా కేంద్రాల్లో అన్ని రకాల విత్తనాలు అందుబాటులో ఉంచడం జరిగింద

# అక్రమంగా నిల్వ చేస్తే చర్యలు తప్పవు



**నెల్లూరు క్రైమ్, నవంబర్ 5, ప్రభాతవార్త** నిబంధనలు అతిక్రమించి బాణసంచా తయారీ, విక్రయించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుం టామని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్‌రెడ్డి సూచించారు. జిల్లాలో బాణసంచా తయారీ, విక్రయాలు చేసే వారు తప్పనిసరిగా లైసెన్సు కలిగి ఉండి, ప్రభుత్వ నియమనిబంధనలకు లోబడి బాణసంచా విక్రయించాలని హెచ్చరించారు. ముందస్తు జాగ్రత్త చర్యల వలనే ప్రమాదాలను నివారించగలమని అన్నారు. జిల్లాలో అక్రమంగా తయారయ్యే టపాసులు, సరఫరా, విక్రయాలు చేసే వారిపై ప్రత్యేక నిఘా, అతిక్రమించి విక్రయించినా చట్ట ప్రకారం శిక్షార్హులు, ప్రజల శ్రేయస్సు కొరకు తయారీ కేంద్రాలు, స్టోరేజ్ గోడౌన్స్, మందు గుండు సామాగ్రి విక్రయించే దుకాణాలను, పరిసర ప్రాంతాల భద్రతాపరమైన ప్రామాణికలను పాటిస్తున్నారా లేదా క్షుణ్ణంగా తనిఖీ చేయాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాణసంచా వంటి పేలుడు పదార్థాలు ఇంట్లో నిల్వ ఉంచరాదని, బహిరంగ ప్రదేశాల్లో నిర్ణీత ప్రమాణాల మేరకు ప్రత్యేక దుకాణాలు ఏర్పాటు చేసుకొని విక్రయించుకోవాలని తెలియజేశారు. బాణసంచా విక్రయ, తయారీ లైసెన్స్ కలిగిన దుకాణదారులు ప్రమాదాలు నివారణ కొరకు పాటించాల్సిన నియమ నిబంధనలు తెలియజేస్తూ ఫైర్ సేఫ్టీ ప్రికాషన్స్ తప్పనిసరిగా పాటించాలన్నారు. ప్రతి దుకాణం వద్ద రెండు అగ్ని నిరోధక సిలిండర్లు, రెండు బకెట్ల పొడి ఇసుక, నీరు అందుబాటులో ఉంచుకోవాలన్నారు. బాణసంచా సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాలు నివాస ప్రాంతాలకు, విద్యాసంస్థలకు, హాస్పిటల్స్ కు దూరంగా ఉండాలి. ఫైర్ అల్లారం సిస్టం ఏర్పాటుతో పాటు, అత్యవసర పరిస్థితుల్లో అగ్ని మాపక సిబ్బందికి సమాచారం అందించేలా ఆయా కేంద్రాల వారికి అవగాహన కలిగించాలన్నారు. మందుగుండు విక్రయ కేంద్రాలను అధికారులు అనుమతించిన ప్రదేశంలోనే ఏర్పాటు చేయాలని, 18 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన వారిని మందుగుండు సామాగ్రి తయారీ, నిల్వ కేంద్రాల్లో పనిచేయించరాదన్నారు. బాణసంచా దుకాణాలకు దూరంలో వాహనాలను నిలుపుకునేలా చూసుకోవాలన్నారు. ఆయా కేంద్రాలలో పనిచేసే వారికి ప్రమాద సమయంలో తీసుకోవాల్సిన చర్యలపై అవగాహన కలిగిఉండాలని పేర్కొన్నారు. జిల్లాలో ఎక్కడైనా బాణసంచా అక్రమ విక్రయాలు, నిల్వల సమాచారం ఉంటే స్థానిక పోలీసులకు లేదా పోలీస్ డయల్ 112 ద్వారా పోలీసులకు తెలియజేయాలని సూచించారు.

# సతీష్‌రెడ్డి సేవలు అందరికీ ఆదర్శం : ఎమ్మెల్యే




ఆత్మకూరు,నవంబర్5,ప్రభాతవార్త : దేశం గర్వించదగిన శాస్త్రవేత్త, మాజీ డిఆర్‌డిఒ చైర్మెన్ గుండ్రా సతీష్‌రెడ్డి చేస్తున్న సేవా కార్యక్రమాలు అందరికీ ఆదర్శంగా నిలుస్తాయని, ఇలాంటి వారిని చూసి మరెంతో మంది తాము పుట్టిన గ్రామాలకుసేవ చేసేందుకు ముందుకు వస్తున్నారని ఆత్మకూరు నియోజకవర్గ శాసనసభ్యులు మేకపాటి విక్రమ్‌రెడ్డి పేర్కొన్నారు. ఆదివారం మహిమలూరు లో మాజీ డిఆర్‌డిఒ చైర్మెన్ గుండ్రా సతీష్‌రెడ్డి ధాత ృత్వంతో చెన్నైకి చెందిన శంకర నేత్రాలయం ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి వైద్యశిబిరంలో ఎమ్మెల్యే విక్రమ్‌రెడ్డి పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతంలో ఇంతటి స్థాయిలో కంటి శస్త్ర చికిత్సలు నిర్వహిం చేందుకు చేసిన ఏర్పాట్లను పరిశీలించారు. శంకరనేత్రాలయం ఆధ్వర్యంలో ఆపరేషన్లు చేయించుకున్న పలువురు వృద్ధులు, మహిళలతో ఆయన మాటాడారు. వైద్యశాల ఆధ్వర్యంలో అందిస్తున్న సేవలను గురించి తెలుసుకొని సంతృప్తి వ్యక్తం చేశారు. శంకర్ నేత్రాలయం వారు ఆపరేషన్లు నిర్వహించేందుకు ఏర్పాటు చేసుకున్న మొబైల్ ఐసర్జికల్ యూనిట్ వాహనాలను పరిశీలించి నిర్వాహకులను అభినందించారు. శంకర నేత్రాతతలయం అందరికి కంటికి సంబంధించిన ఆపరేషన్లు చేసేందుకు మొబైల్ యూనిట్ వాహనాలను ఏర్పాటు చేసి ఎలాంటి ఇన్‌ఫెక్షన్ రాకుండా ఆపరేషన్లు నిర్వహించడం అభినందించాల్సిన విషయమన్నారు. దేశం గర్వించదగ్గ వ్యక్తి, ప్రపంచంలోనే ప్రముఖుడు అయిన గుండ్రా సతీష్‌రెడ్డి మహిమలూరు తన స్వగ్రామానికి సేవ చేస్తూ అందరి మన్ననలు పొందారన్నారు. అలాంటి వ్యక్తి తమ గ్రామానికి అవసరమైన అన్నింటిని అందజేస్తూ గ్రామానికి ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతు న్నారన్నారు. ఇలాంటి వ్యక్తి చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించిన అమెరికాలో ఉంటున్న డాక్టర్ రూబినెహర్ 18లక్షల రూపాయలను సేవా కార్యక్రమాల నిర్వహణకు అందజేశారని ఈసందర్భంగా ఆమెకు ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలిపారు.

తాము పుట్టిన గ్రామాన్ని అభివృద్ధి చేసుకోవాలని అనేకమందికి మనసులో ఉన్నా ఎలా చేయాలో తెలియక ఉన్న సమయంలో అందరి భాగస్వామ్యంతో నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలనే ఉద్దేశంతో ఏర్పాటు చేసిందే ఆత్మకూరు డెవలప్‌మెంట్ ఫోరం అన్నారు. ఈఫోరం ఏర్పాటు చేసిన అనంతరం వేరే రాష్ట్రాల్లో , దేశాల్లో ఉన్న వారు ఆత్మకూరు డెవలప్‌మెంట్‌ఫోరం ద్వారా భాగస్వాములవుతున్నారని వారు తమ గ్రామాల్లో సూచించిన అభివృద్ధి పనులను ఎడిఎఫ్ ద్వారా పూర్తిచేస్తున్నామని వారు పంపే ప్రతి రూపాయి అభివృద్ధి పనులకు వినియోగిస్తున్నా మన్నారు. నెలవారీ జీతాలు తీసుకునే సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు సైతం ఎడిఎఫ్ ద్వారా తమ గ్రామాల అభివృద్ధికి నెలజీతం నుంచి నగదు అందజేస్తామని ప్రకటిస్తున్నారని , రాజకీయాలకు, పార్టీలకు అతీతంగా ఈ ఎడిఎఫ్ ద్వారా అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆత్మకూరు నియోజకవర్గాన్ని మరింతగా అభివృద్ధి చేసుకుందామని ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు.ఈకార్యక్రమంలో ఎంపిపి కె.వేణుగోపాల్‌రెడ్డి, ఆత్మకూరు సిండికేట్‌ఫార్మర్‌సొసైటీ చైర్మెన్ సానా వేణుగోపాల్‌రెడ్డి, బిజెపి జిల్లా నాయకుడు కుడుముల సుధాకర్‌రెడ్డి, , డిఆర్‌డిఒ మాజీ చైర్మెన్ గుండ్రా సతీష్‌రెడ్డి, పి ఎ శ్రీనివాసులు, స్థానిక సర్పంచ్ నర్శింహులు, వైసిపి నాయకులు మస్తానయ్య, నవీన్‌రెడ్డి, శ్రీనివాసులురెడ్డి పాల్గొన్నారు.

## ముగిసిన గంగమ్మ ఉత్సవాలు

**వింజమూరు,నవంబర్5,ప్రభాతవార్త:** వింజమూరు లో గంగమిట్టలో వేం చేసియున్న గ్రామ దేవత శ్రీగంగమ్మ తల్లి మహోత్సవాలు 3వ తేదీ ప్రా రంభమై 5వ తేదీ ఆదివారంతో ము గిశాయి. చివరి రోజు ఆలయం వద్ద భక్తులు అమ్మవారికి పొంగళ్ళుపెట్టి మొక్కులు తీర్చుకున్నారు. సాయంత్రం లెక్కలవారిపాళెం నుండి గుండ్ల పల్లి వారి ఇంటి నుండి మొదటి ఎద్దులబండి తప్పెట్లు, తాళాలు, భాజా భజంత్రీల నడుమ పొంగళ్ళతో ఆలయానికి చేరుకున్నారు. నైవేధ్యం అమ్మవారికి చెల్లించారు .సాయంత్రం సంకురాత్రి రమణయ్య ఇంటి వద్ద నుండి ఎద్దుల బండి అంగరంగ వైభవంగా ము స్తాబై బాణాసంచా మోతలతో, తప్పెట్ల సందడితో ఆల యానికి చేరుకొని గుడి చుట్టూ ప్రదక్షణలు చేశారు. ఉదయం నుండి భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వ హించారు. గంగమ్మతల్లి ఆచార సాంప్రదాయాలను శాస్త్రో క్తంగా నిర్వహించారు. కార్యక్రమాలను కార్యనిర్వాహకులు గడ్డం రమణయ్య, మారెళ్ళ వెంకటేశ్వర్లు, యాదవ సంఘ నాయకులు పర్యవేక్షించారు.



## సర్వేపల్లిలో 6కోట్లతో 60 దేవాలయాల నిర్మాణాం

**పొదలకూరు నవంబర్ 5 ప్రభా త వార్త** సర్వేపల్లి నియోజకవర్గంలో 6 కోట్ల రూపాయాలు వ్యయంతో60 దేవా యాలు నిర్మించేందుకు శ్రీకారం చు ట్టామని రాష్ట్ర వ్యవసాయశాఖా మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. పో దలకూరు మండలం నందివాయి గ్రా మంలో ఆయన పర్యటించి వివిధ అభి వృద్ధి పనులకు శంకుస్ధాపనలు ప్రారంబోత్సవాలు జరిపారు.ఈ సందర్బంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతు నందివాయి ఎస్‌సి కాలనీలో ఆలయం నేర్మించేందకు టిటిడి సహాయంతో శ్రీవాణి ట్రస్టు నిదుల నుండి 10 లక్షలు మంజూరు అయ్యాయని తెలిపారు.ఈగ్రామానికి తాను జడ్‌పి చైర్మన్‌గా ఉన్న సమయంలో రోడ్డు వేయించానని గుర్తు చేశారు. ఆ తరువాత వచ్చిన ప్రభుత్వం ఈగ్రామానికి ఎటువంటి రోడ్డుల గురించి పట్టించుకోలేదని విమర్శించారు.తమ ప్రభుత్వంలో జరిగినంత అభివృద్ధి సంక్షేమపధకాల అమలు గతంలో ఏ ప్రభుత్వంలో జరగలేదని అన్నారు. తొలుత ఆయన గ్రామంలో నూతనంగా నేర్మించనున్న మాతా పరమేశ్వరీ ఆలయానికి శంకుస్ధాపన జరిపారు.గ్రామానికి విచ్చేసిన కాకాణికి గ్రామస్తులు ఘనంగాస్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజాప్రతినిదులు వివిధ శాఖల అధికారులు,వైసిపినాయకులు కాకాణి అభిమానులు పాల్గొన్నారు.



## ఇసుక అక్రమరవాణాను అరికట్టండి



**సీతారామపురం నవంబర్ 5 ప్రభాతవార్త** : మండలంలో అక్రమ ఇసుకరవాణా విచ్చలవిడిగి తయారైంది. స్పెషల్ ఎన్‌ఫోర్స్ మెంట్ బ్యూరో (సెబ్) అధికారుల పూర్తి సహకారంతో ఇసుక అక్రమరవాణా జరుగుతున్నట్లు సమాచారం. మండలంలో సుమారు 8 ట్రాకర్లు ప్రతి రోజు వివిధ గ్రామాలకు చెందిన వాగులలో ఇసుకను తవ్వి విచ్చలవిడిగా అధిక రేట్లుకు అమ్ముకుంటున్న పరిస్థితి నెలకొంది. ఇసుక తవ్వుకునే వాగు నుండి దూరాన్ని బట్టి రేటు నిర్ణయిస్తున్నారు. అక్రమరవానా అడ్డుకట్టకు ప్రభుత్వం సెబ్ అధికారులను నియమిస్తే వారు ఒక్కొక్క ఇసుక ట్రాక్టర్ వద్ద నెల మామూళ్ళు వసూలు చేస్తు పరోక్షంగా ఇసుక అక్రమరవాణాకు సహకరిస్తున్నారని ప్రజలు బాహాటంగా విమర్శలు చేస్తున్నారు. ఇసుక అక్రమార్కులు ఒకరిని మద్యవర్తిగా ఉంచుతు అక్రమార్కుల నుండి నగదు వసూళ్ళు చేసి సెబ్ అధికారులకు అప్పజెప్పేట్లు నియమించుకున్నారని ప్రజలలో గుసగుసలు వినిపిస్తున్నాయి. వాగులలో ఇసుకను అక్రమంగా తరలించి కూడదనే ప్రభుత్వం నిబంధనలను ఉల్లఘింస్తు ఇసుక అక్రమార్కులు అడ్డగోలుగు ఇసుకను తవ్వకుంటు లక్షల రూపాయాల మేర ప్రభుత్వ ఆస్తిని కొల్లగొడుతున్నారు. సంక్షేమపథకాల అమలు తీరుపై రెవిన్యూ అదికారులు పూర్తిగా సన్నద్దం కావడం ఎన్నికల సమీపిస్తున్న సమయంలో ఎలక్షన్ విధులలో నిమగ్నం అవడం ఇలా ప్రభుత్వ కార్యక్రమాలలో రెవిన్యూ అధికారులు ఉండగా ఇసుక అక్రమార్కులు అడ్డగోలుగా ఇసుకను తవ్వకుంటు విచ్చలవిడిగి ప్రజలనుండి డబ్బును దోచుకుంటున్నారు. ఈ అక్రమార్కులకు తోడుగా సెబ్ అధికారులు నిలుస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. అందులో భాగంగా అధివారం అధికారులు ఉండరని విచ్చలవిడిగా ఇసుక తరలిస్తున్న ఇసుక టాక్టర్‌ని అదికారులు పట్టుకోగా పొంతనలేని సమాధానాలు చెబుతు ఇసుక ట్రాక్టర్ యజమానులు వ్యవహారించారని రెవిన్యూ అధికారులు అసహనం వ్యక్తం చేస్తున్నారు. స్పెషల్ ఎన్‌పోర్స్ మెంట్ బ్యూరో అధికారులు నిరంతంర పర్యవేక్షణ పక్కన బెట్టి వారి కళ్ళముందే అక్రమ ఇసుక రవాణా జరుపుతున్న చూసిచూడనట్లుగా వ్యవహారిస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి. అధికారులకు నగదు ఇవ్వని ట్రాక్టర్ యజమానులపై కేసులు పెడుతు ఉన్నతాధికారులదృష్టిలో విధిగా పనులు చేస్తున్నామని సాకును చూపిస్తు అసలైన ఇసుక అక్రమరవాణాదారులకు సహకరిస్తున్నారని అరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి మండలంలో జరుగుతున్న ఇసుక అక్రమరవాణాకు అడ్డుకట్ట వేసి ప్రభుత్వ ఆస్దిని కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

## ఓటరునమోదు ప్రత్యేక క్యాంప్‌ను పరిశీలించిన రావి




**చేజర్ల, నవంబర్5, ప్రభాతవార్త** : మండల కేంద్రమైన చేజర్లలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో ఓటరు నమోదు కు సంబంధించిన ప్రత్యేక క్యాంప్‌ను అధికారులు నిర్వహించడంతో టిడిపి మండల అధ్యక్షుడు రావి లక్ష్మీనర్సా రెడ్డి ఆదివారం పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్‌కేంద్రాల్లో ఎన్నికల కమీషన్ ఇటీవల విడుదల చేసిన డ్రాఫ్ట్ ఓటర్‌లిస్ట్‌లో నూతన ఓటర్ లిస్టు విడుదల చేయలేదని, పాత ఓటర్ లిస్ట్ విడుదల చేశారన్నారు. ఓటర్ లిస్ట్‌లో నూతన ఓటర్లు నమోదు కాలేదని , మరణించిఇన వారి పేర్లు, డబుల్ ఎంట్రీలు అలాగే ఉన్నాయన్నారు. గతంలో ఇక్కడ నివాసముండి వేరే ప్రాంతాలకు వెళ్ళిన వారి పేర్లు పెద్ద సంఖ్యలో ఉన్నాయని వాటిని తొలగించే విధంగా అధికారులు తీసుకోలేదన్నారు. బిఎల్‌ఓ దగ్గర ఉన్న డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్ ప్రభుత్వం నిర్వహించిన డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌పై స్పెషల్ వెరిఫికేషన్ కార్యక్రమంలో బూత్‌లెవెల్ ఆఫీసర్లతో కలసి పోలలింగ్ స్టేషన్ల వారీగా పరిశీలించారు. అయితే డ్రాఫ్ట్ ఓటరు లిస్టులో నూతన ఓటర్లు నమోదు కాకపోవడంతో పలు సందేహాలకు తావిస్తుందన్నారు. మరణించిన, నివాసం లేని వారి పేర్లను తొలగించేందుకు చర్యలు తీసుకోవాలని బూత్‌లెవల్ ఆఫీసర్లను కోరామన్నారు. ఈవిషయమై తహసిల్దార్ పి.కృష్ణను కలసి డ్రాఫ్ట్ ఓటర్ లిస్ట్‌లో ఉన్న పలు సందేహాలు సమస్యలపై వివరించారు. స్పందించిన తహసిల్దార్ పారదర్శకంగా ఓటర్ నమోదు ప్రక్రియ జరుగుతుందని హామీ ఇచ్చారు.

## ఓటుహక్కును ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి



**మర్రిపాడు, నవంబర్5, ప్రభాతవార్త** : ప్రజా స్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు వజ్రాయుధంలాంటిదని ఆత్మకూరు ఆర్‌డిఒ ఎం.మధులత పేర్కొన్నారు. మర్రిపాడు మండలంలోని మర్రిపాడు, సన్నువారిపల్లి, చుంచులూరు గ్రామాల్లో జరుగుతున్న ఓటింగ్ ప్రక్రియను ఆదివారం ఆమె ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌డిఒ మాట్లాడుతూ 18సంవత్సరాలు నిండిన యువతీయువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలనా న్నరు. అందరూ తమ ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. పోలింగ్ కేంద్రాలకు నియమించబడిన బిఎల్‌ఒలు ఓటర్ లిస్ట్‌లపై సమగ్రంగా పరిశీలించి చనిపోయినవారిని గ్రామాల్లో శాశ్వతంగా వలస వెళ్ళిన వారిని జాబితానుండి తొలగించాలని ఆర్‌డిఒ ఆదేశించారు. కొత్తగా ఓటు హక్కు కోసం వచ్చే దరఖాస్తులను తీసుకొని త్వరిత గతిని పూర్తిచేయాలన్నారు. గ్రామాల్లో వచ్చే అభ్యంతరాలను , సవరణలపై కూడా జాగ్రత్తగా విచారణ జరిపి ఈ ప్రక్రియను వేగవంతం చేయాలని ఆమె కోరారు. ఆర్‌డిఒ వెంట ఆర్ఐ సురేంద్ర, ఆయా పోలింగ్ కేంద్రాల బిఎల్‌ఒలు పాల్గొన్నారు.

## బుడగ జంగాలను ఎస్సీల్లో చేర్చడం దారుణం




**అల్లూరు, నవంబరు 5 ప్రభాతవార్త** : అల్లూరు పాతబస్టాండ్ సెంటర్‌లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుడగ జంగాలను ఎస్సీలలో చేర్చడం దారుణమని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షులు ఎస్.మల్లి ఆధ్వర్యంలో దళితులు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా మల్లి మాట్లాడుతూ సజ్జల రామకృష్ణారెడ్డి బుడగ జంగాలకు ఎస్సీ సర్టిఫికేట్లు ఇప్పిస్తాననడం దళితులను అణిచివేయడమేనన్నారు. బుడగ జంగాలను ఎస్సీలలో చేర్చి అసెంబ్లీ తీర్మానం చేసి రాష్ట్రపతికి పంపించి వున్నామని త్వరలో ఎస్సీ సర్టిఫికేట్లు ఇస్తామని, అదే విధంగా శంభుని కాపులకు కూడా ఎస్సీ సర్టిఫికేట్లు ఇప్పిస్తామని చెప్పడం దారుణమైన విషయమన్నారు. ఇది దళితులను అణిచివేయడమే అవుతుందన్నారు. ఈ విధంగా దళిత కులాల్లో ఇతర కులాలను చేర్చి ఎస్సీ రిజర్వేషన్‌ను నిర్వీర్యం చేస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో సాల్మన్‌రాజు, బి.కోటయ్య, రవీంద్రబాబు, కాకి వెంకయ్య, చాట్ల రవీంద్ర, జాన్సన్, వంద మంది దళితులు పాల్గొన్నారు.

## కావలి పట్టణంలో రౌడీయిజం చేస్తే తాట తీస్తా

**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** : ప్రశాంతంగా వుండే కావలి పట్టణంలో రౌడీయిజం చేస్తే తాట తీస్తానని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి తీవ్ర స్థాయిలో హెచ్చరికలు చేశారు. కావలి ఎమ్మెల్యే నివాసంలో ఆదివారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. కావలి ప్రశాంతంగా వుండే ప్రాంతమని తెలిపారు. ఇక్కడ అన్ని వర్గాల ప్రజలు ప్రశాంతంగా జీవిస్తుంటారన్నారు. ఇక్కడ పిచ్చి మాటలు మాట్లాడితే తాట తీస్తానని హెచ్చరించారు. ఇటీవల కొంతమంది ఆర్టీసీ డ్రైవర్‌ని దారుణంగా కొట్టారని దీనిని తీవ్రంగా ఖండించామన్నారు. వాళ్ళతో ఏ పార్టీల వారికి సంబంధం వుండదని తెలిపారు. అయితే రకరకాలుగా ఈ రౌడీలతో సంబంధాలు వుంటాయని తెలిపారు. ఒకాయన నేను రౌడీ అయితే తాడేపల్లిలో ప్రెస్‌మీట్ పెట్టగలవా అని నన్ను అన్నాడని తెలిపారు. ఆయనకు తెలియజేస్తున్నా నువ్వు ఏమి చేస్తావు, నువ్వు ఏమి పీకుతావు, నీ ఇంటికి వస్తానని హెచ్చరికలు చేశారు. కావలి పట్టణంలో రకరకాల ప్రజలు వుంటారని ఇక్కడ రౌడీయిజం కానీ, బెదిరింపులు కానీ, కబ్జాలు కానీ, దందాలు ఏమైనా చేయాలనుకుంటే కుదరదని తాట తీస్తానని హెచ్చరించారు. ఎవరు భయపడేది లేదని మీ నాయన మీద మేము పెట్టిన కేసు కాదని, మీ నాయన మీద 12 కేసులు, నీ మీద 3 కేసులు వున్నాయన్నారు. ఇంకోసారి ఇలా మాట్లాడితే సహించేది లేదన్నారు. త్వరలో మీ కూసాలే కదిలిపోతాయన్నారు. తాడేపల్లికి నన్ను ఏంటి పంపించేది నేను మీ ఇంటికి పోలీసులు కూడా లేకుండా వస్తానని ఏమి చేస్తావో చూసుకుందామని, నీ రౌడీయిజం చూపించు అని హెచ్చరించారు. కావలి ప్రజలు రౌడీయిజానికి మద్దతు ఇచ్చే పార్టీల వైపు వుంటారా లేక రౌడీయిజానికి మద్దతు ఇవ్వని వైసిపి పార్టీ వైపు వుంటారో త్వరలో తెలుస్తుందని చెప్పారు. 9న జరిగే సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలి... ఈ నెల 9వ తేది కావలి నియోజకవర్గంలో జరిగే సాధికార బస్సు యాత్రను జయప్రదం చేయాలని కావలి ఎమ్మెల్యే రామిరెడ్డి ప్రతాప్‌కుమార్‌రెడ్డి పిలుపునిచ్చారు. ఈ బస్సు యాత్ర రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ఆధ్వర్యంలో జరుగుతుందని తెలిపారు. ఈ బస్సు యాత్రలో రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్‌రావు, మాజీ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్, మంత్రి జోగి రమేష్, మత్స్యశాఖ మంత్రి సిదిరి అప్పలరాజు, ఎమ్మెల్యే అఫీజ్, జూపూడి ప్రభాకర్, జిల్లాలోని ఎమ్మెల్యేలు, ఎంపి ఆదాల ప్రభాకర్‌రెడ్డి, కావలి నియోజకవర్గ పరిశీలకులు ప్రసాద్, 2024లో నెల్లూరు పార్లమెంట్‌కు పోటీ చేస్తున్న రాజ్యసభ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిలు పాల్గొంటారన్నారు. ఈ నెల 9వ తేది అల్లూరు మండలం ఇస్కపల్లి గ్రామం నుండి పూజల అనంతరం ఈ బస్సు యాత్ర ప్రారంభమవుతుందన్నారు. మధ్యాహ్నం ఆర్‌ఎస్‌ఆర్ ఇంజనీరింగ్ కళాశాల వద్దకు చేరుకొని అక్కడ డాక్టర్లు, అధ్యాపకులు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, న్యాయవాదులతో సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అక్కడి నుండి బయలుదేరి సాయంత్రం 3 గంటలకు కావలి బైపాస్ మీదుగా కావలి పట్టణానికి చేరుకుంటుందన్నారు. జెండా చెట్టు వద్ద ప్రార్దనలు చేసిన అనంతరం శ్రీ పొట్టి శ్రీరాములు విగ్రహ సెంటర్‌లో బహిరంగ సభ నిర్వహిస్తారన్నారు. ఈ కార్యక్రమాలలో కావలి నియోజకవర్గంలోని ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీలు, వైసిపి నాయకులు, కార్యకర్తలు, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి అభిమానులు, వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అభిమానులు పెద్దఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఎయంసి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, వైసిపి పట్టణ అధ్యక్షులు కేతిరెడ్డి శివకుమార్‌రెడ్డి, జెడ్పీటీసీ సభ్యులు జంపాని రాఘవులు, వైసిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 6న కందుకూరులో ప్రజారక్షణ బేరి



**వలేటివారిపాలెం నవంబరు 5 ప్రభాతవార్త** : ఈ నెల 6న కందుకూరులో సీపీఎం ఆధ్వర్యంలో ప్రజారక్షణ బేరి నిర్వహించనున్నట్లు సీపీఎం నేత జీవీబీ కుమార్ తెలిపారు. లౌకికవాదం, ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని కోరుతూ నిర్వహించే ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తిచేశారు. ఆదివారం వలేటివారిపాలెంలో సీపీఎం నాయకుల ఆధ్వర్యంలో ప్రజారక్షణ బేరి వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర ్భంగా జాన్ మాట్లాడుతూ గత నెలలో ఆదోనిలో ప్రారంభమైన రాష్ట్ర బస్ యాత్ర సోమవారం కందుకూరు రానుందన్నారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు మాజీ సభ్యులు కామ్రెడ్ మధు, రాష్ట్రనేతలు కామ్రెడ్ పి.ప్రభాకర్‌రెడ్డి, వి.కృష్ణయ్య, కె.ఉమామహేశ్వరరావు, నెల్లూరు జిల్లా కార్యదర్శి మూలం రమేష్‌తోపాటు కందుకూరు నేతలు పాల్గొంటారని ఆయన తెలిపారు. అదేవిధంగా ఈ నెల 15విజయవాడలో జరిగే బహిరంగసభను జయప్రదం చేయాలనా న్నరు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నేతలు చెన్నకేశవులు, ఎం.సుబాను, మాలా ్యద్రి తదితరులు పాల్గొన్నారు.

## రౌతు వినయ్ ఆత్మహత్యకు కారణమైన వారిపై చర్య తీసుకోవాలి



**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త** : రౌతు వినయ్ ఆత్మహత్యకు గల కారణాలు తెలుసుకొని వినయ్ ఆత్మహత్య కు ప్రేరోపించేందుకు కారకులైన వారిని కఠినంగా శిక్షించాలని జనసేన జిల్లా నాయకులు గునుకుల కిషోర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత వినయ్ ఆత్మహత్య చేసుకొని మృతి చెంది మూడు రోజులు అవుతున్నా పోలీసులు పిర్యాదు తీసుకోకపోవడంతో జనసేన పార్టీ ఆత్మకూరు ఇన్‌చార్జినలిశెట్టి శ్రీదర్, కెఎస్‌ఎస్ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సుధామాదవ్ తాను బుచ్చిరెడ్డిపాళెంలో రూరల్ డిఎస్‌పి వీరాంజనేయరెడ్డిని, బుచ్చి ఎస్‌ఐ మహేంద్రని కలిసినట్లు తెలిపారు. సాధారణ బైకు మెకానిక్‌ని అంతమంది దాడి చేయడం దారుణమని అన్నారు. సిసిపుటేజ్ మరియు బాధితుడు మృతి చెందుతు రాసిన లెటర్ల ఆధారంగా పోలీసులు విచారణ జరపాలని అన్నారు. పోలీసులు రీపోస్టు మాస్టరం చేసిన తరువాత ఆత్మహత్యకు గల కారణాలు అందుకు కారకులైన వారిని చట్టపరంగా కట్టినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. వినయ్ స్వామి మాల వేసి ఉన్నా కూడా ఆలోచించకుండా విచక్షణారహితంగా కోట్టడం దారుణమని అన్నారు. ఈదాడి మతపరమైన వివాదం కాకుండా సున్నితమైన కోణంలో పరిశీలించి అందుకు కారణమైన వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో జనసేన జిల్లా ప్రధానకార్యదర్శి గునుకుల కిషోర్, ఆత్మకూరు జనసేన పార్టీ ఇంచార్జి నలిశెట్టి శ్రీదర్, కెఎస్‌ఎస్ వర్కింగ్ ఇన్‌చార్జి సుధామాదవ్, ప్రశాంత్‌గౌడ్, షాజహాన్, మౌనిష్, కేశవ, వరా, సాయి, కాషిఫ్, షారు తదితరులు పాల్గోన్నారు.

## కంటి ఆపరేషన్లు గ్రామస్తులకు అండగా హెల్పింగ్ హార్ట్స్



**అనంతసాగరం, నవంబర్5, ప్రభాతవార్త** : డిఆర్‌డిఒ మాజీ చైర్మెన్ డాక్టర్ గుండ్రా సతీష్‌రెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత కంటి చికిత్సలు , ఆపరేషన్లు మహిమలూరు గ్రామంలోని చుట్టుప్రక్కల గ్రామస్తులంతా వారంరోజులపాటు పాల్గొన్నారు. అనంతసాగరం మండలంలోని పడమటికంభంపాడు గ్రామ పంచాయతీ నుండి గ్రామ సర్పంచ్, హెల్పింగ్ హార్ట్స్ గ్రూపు సభ్యుల సహకారంతో 60మంది చికిత్సకు హాజరు కాగా 19మందికి కంటి ఆపరేషన్లు ఎక్కువగా ఫలితాన్ని ఇవ్వడంతో చేయయించుకున్న వారందరూ ఎలాంటి సమస్యలు లేవని చెన్నై డాక్టర్లను కొనియాడారు. రాకపోకలకు ట్రాన్స్‌పోర్ట్స్‌కు ఆటోలు సహాయం చేసినందుకు, టిఫిన్, భోజన సదుపాయం కల్పించినందుకు పికెపాడు గ్రామస్తులంతా సంతోషం వ్యక్తం చేశారు. ఇలాంటి అవకాశాన్ని తమ గ్రామానికి కల్పించినందుకు సతీష్‌రెడ్డికి సర్పంచ్ కత్తి లావణ్య పెంచలయ్య, హెల్పింగ్ హార్ట్స్ టీమ్ ఆర్గనైజర్స్‌కు తాము రుణపడి ఉంటామని గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు.

## ఈ పనికిమాలిన ప్రభుత్వం మాకొద్దు



**కందుకూరు, నవంబర్ 5, ప్రభాతవార్త**:అధికార వైసీపీ ప్రభుత్వంపై ముస్లిం మహిళలు కన్నెర్రచేస్తున్నారు. ప్రభుత్వ పథకాలు సక్రమంగా అందివడంలేదని, ఈ ప్రభుత్వంలో బతకడమే కష్టంగా ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. బాబు షూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి ఇంటూరి నాగేశ్వరరావు ఆదివారం ఉదయం కందుకూరు పట్టణంలోని బూడిదపాలెం ప్రాంతంలో పర్యటించారు. వైసీపీ ప్రభుత్వ వైఫల్యాలను తెలియజేయడంతో పాటు, తెలుగుదేశం పార్టీ ప్రకటించిన మినీమేనిఫెస్టోలోని అంశాలను స్ధానికులకు వివరించారు. వైసీపీ ప్రభుత్వంలో పెంచిన పన్నులు, చార్జీలను అంకెల రూపంలో విడమర్చి చెప్పారు. ఈ సందర్భంగా మహిళలందరూ తమ ఆవేదనను నాగేశ్వరరావుతో పంచుకున్నారు. ఈ నాలుగేళ్లలో ఆరుసార్లు కరెంటు చార్జీలు పెంచడంతో ప్రతి నెల బిల్లులు వేలల్లో వస్తున్నాయని చెప్పుకొచ్చారు. ఆ బిల్లులు సాకుగా చూపి ప్రభుత్వ పథకాలు అందకుండా చేస్తున్నారని ముస్లిం మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధానంగా పింఛన్లు, రేషన్‌కార్డులు భారీ సంఖ్యలో తొలగించారని నాగేశ్వరరావుకు ఫిర్యాదు చేశారు. ఎలాంటి కారణం లేకుండా తమ పేర్లు జాబితా నఉండి తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై అధికారుల చుట్టూ తిరుగుతున్నా కనీసం సమాధానం చెప్పడంలేదని వాపోయారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, పట్టణ ప్రధాన కార్యదర్శి ముచ్చు శ్రీను, ఉన్నం కృష్ణమోహన్ ,సుల్తాన్, ఖాధర్, జానీభాషా, ఆరీఫ్, హర్షద్, ఆవిద్, శ్రీకాంత్, ఏడుకొండలు, చదలవాడ కొండయ్య, నాదెళ్ల వెంకట సుబ్బారావు, రఫీ, చిలకపాటి మధు, గోచిపాతల మోషే, చుండూరి శ్రీనివాసులు, వెంకటకృష్ణ, సలాం, రూబీ, గౌస్‌భాషా, జియాఉద్దీన్, నజీర్, ఖలీల్, కరిముల్లా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## రాములు కుటుంబ సభ్యుల్ని పరామర్శించిన మాలేపాటి



**కావలి రూరల్, నవంబరు 5 ప్రభాతవార్త** : దగదర్తి మండలం దామవరం పంచాయతీ నారాయణపురం గ్రామానికి చెందిన రాములు రైలు ప్రమాదంలో మృతి చెందాడు. కావలి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జ్ మాలేపాటి సుబ్బానాయుడు విషయం తెలుసుకొని ఆదివారం కావలి ఏరియా వైద్యశాల మార్చురీ వద్ద రాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతికి గల కారణాలను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాలేపాటి వెంట టిడిపి నాయకులు సురేష్, మోహన్, మోహన్‌రావు, రవి, బాబులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలకు కటికాల లక్ష్మీకాంతమ్మ దేహం అందజేత



**నెల్లూరు, నవంబరు5 ప్రభాతవార్త-వైద్యం** : సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కటికా వెంకటేశ్వర్లు మాతృ మూర్తి కటికాల లక్ష్మీకాంతమ్మ(88)ఆదివారం ఉదయం పరమపదించారు. వారికుటుంబ సభ్యులు నగరంలోని స్థానిక ఏసీసుబ్బారెడ్డి ప్రభుత్వ మెడికల్ కళాశాలకు లక్ష్మీకాంతమ్మ పార్థీవదేహాన్ని దానం చేశారు. ఈ సందర్భంగా కటికాల వెంకటేశ్వర్లు మాట్లాడుతు తమ తల్లి మృతదేహం వైద్యవిద్యార్థుల చదువులకు ఉపయోగ పడాలనే సదుద్దేశ్యంతో మెడికల్ కళాశాలకు అప్పగించటం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు మాదాల వెంకటేశ్వర్లు, జొన్నలగడ్డ వెంకమరాజు, పి.చంద్రారెడ్డి, జి.దయాకర్, భోగేశ్వరరావు, బలరాం, మెడికల్ కళాశాల డాక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

## ఫిజికల్ సైన్స్, హిందీ ఉపాధ్యాయ పోస్టులకు దరఖాస్తులు చేసుకోండి

**కావలి రూరల్, నవంబరు 5 ప్రభాతవార్త** : ఎస్‌పిఎస్‌ఆర్ నెల్లూరు జిల్లా కావలి రూరల్ మండలం తుమ్మలపెంటలోని ఎపిఆర్ స్కూల్(బాలికల)లో విద్యార్థినులకు ఇంగ్లీషు మీడియంలో బోధించేందుకు పిజిటి ఫిజికల్ సైన్స్, టిజిటి హిందీ సబ్జెక్టులకు ఉపాధ్యాయ సిబ్బంది( మహిళా టీచర్లు మాత్రమే) కావాలని ఈ స్కూల్ ప్రిన్సిపాల్ కె.పద్మావతి తెలిపారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్, గ్రాడ్యుయేషన్, బిఇడి, హెచ్‌పిటి టిఇటి అర్హతలు కలిగి (2018 డిఎస్సీ గైడ్‌లైన్) వున్న ఆసక్తి గల అభ్యర్థులు ఈ నెల 12వ తేది లోపు అప్లికేషన్ ఫారం, అర్హతలకు సంబంధించిన జెరాక్స్ ప్రతులను పాఠశాలలో సమర్పించాలని తెలిపారు. అనంతరం జిల్లా ఉప విద్యాశాఖాధికారి ఆధ్వర్యంలో కమిటీ ద్వారా డెమో తరగతులు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## జనసేన పార్టీలో చేరిన వంద కుటుంబాలు

**కావలి రూరల్, నవంబరు 5 ప్రభాతవార్త** : జనంలోకి జనసేన కార్యక్రమంలో భాగంగా కావలి పట్టణంలోని 16వ వార్డులోని వంద కుటుంబాలు జనసేన పార్టీలో చేరాయి. వీరందరికి జనసేన పార్టీ నాయకులు సిద్దు, తోట శేషయ్య, బెల్లంకొండ వెంకటేశ్వర్లు పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రానున్న ఎన్నికలలో జనసేన పార్టీకి ఒక్క అవకాశం ఇవ్వాలని తెలిపారు. అవినీతి రహిత పాలన జనసేన పార్టీతోనే సాధ్యమన్నారు. రాష్ట్రాభివృద్ది కోసం, యువత భవిష్యత్ కోసం వచ్చే ఎన్నికలలో పవన్‌కళ్యాణ్‌కు ఒక్క అవకాశం ఇవ్వాలన్నారు. ప్రస్తుత ప్రభుత్వంలో అవినీతి, అరాచకాలు పెరిగిపోయాయన్నారు. ముఖ్యంగా కావలి నియోజకవర్గంలో గ్రావెల్ మాఫియా, రేషన్ బియ్యం మాఫియా, ఇసుక మాఫియా, ప్రభుత్వ భూములు కబ్జాలు, అక్రమ లేఅవుట్‌లు, ప్రభుత్వ, ప్రజల ఆస్తులను అడ్డగోలుగా దోచుకుంటున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో 16వ వార్డు వైసిపి నాయకులు సాయికృష్ణ, 15వ వార్డు నాయకులు హరీష్, బ్రహ్మయ్య, ఈశ్వర్, చైతన్య, సాయి, జనసేన పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఈ నెల 8న కందుకూరులో జగనన్నకు చెబుదాం

**నెల్లూరు అర్బన్, నవంబర్5, ప్రభాతవార్త** : ఈ నెల 8వ తేదీ బుధవారం కందుకూరులో జగనన్నకు చెబుదాం(స్పందన) కార్యక్రమం నిర్వహించినట్లు జిల్లా కలెక్టర్ ఎం.హరినారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఉదయం 10గంటల నుండి మధ్యాహ్నం 1:30గంటల వరకు కందుకూరు సబ్‌కలెక్టర్ కార్యాలయ ఆవరణలో జరుగుతుందని ఆయన తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం మండలస్థాయిలో జగనన్నకు చెబుదాం నిర్వహిస్తున్నదని, కనుక కందుకూరు పట్టణం, మడలంలోని గ్రామాల ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలతో వచ్చి పరిష్కరించుకోవాలని కలెక్టర్ ఒక ప్రకటనలో కోరారు. జగనన్నకు చెబుదాం 8వ తేదీ అల్లూరులో కాకుండా కందుకూరులో జరపాలని నిర్ణయించడం జరిగిందని, అల్లూరులో జరిగే వివరాలను తరువాత తెలియజేస్తామని తెలిపారు.

## పాతబిట్రగుంట దళితవాడలో విద్యుత్ సమస్యని పరిష్కరించండి



**బిట్రగుంట, నవంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం పాతబిట్రగుంట దళితవాడలో నెల రోజులుగా సర్వీస్ వైరు తెగిపోయి ఒకే లీడ్ మీద విద్యుత్ సరఫరా అవుతుందని దీనికి సంబంధించి సంబంధిత అధికారులు స్పందించి మరమ్మతులు చేయాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

## ఆదరణ కేంద్రాన్ని సందర్శించిన జనసేన నియోజకవర్గ ఇన్‌చార్జ్

**బిట్రగుంట, నవంబరు 5 ప్రభాతవార్త** బోగోలు మండలం ముంగమూరు భవానీ ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించబడుతున్న ఆదరణ కేంద్రాన్ని ఆదివారం కావలి నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జ్ అళహరి సుధాకర్ సందర్శించారు. గత 25 సంవత్సరాలుగా అనాధలకు, హెచ్ఐవి బాధితులకు నిర్వాహకులు సింహాద్రిరావు చేస్తున్న కృషిని అభినందించారు. అనంతరం సిద్దవరపువెంకటేశ్వరపాళెంకు చెందిన కార్యకర్తలతో కలిసి రోగులకు, అనాధలకు పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు.

## కరవు విలయతాండవం చేస్తున్నా పట్టీపట్టనట్లు వ్యవహరిస్తున్న జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం



**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** రాష్ట్రంలో కరవు విలయతాండవం చేస్తున్నా జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం పట్టీపట్టనట్లు వ్యవహరిస్తుందని సిపిఐ జిల్లా సమితి కార్యదర్శి దామా అంకయ్య విమర్శించారు. కావలి రైల్వే రోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో వర్షాభావ పరిస్థితులు వుంటాయని గత సంవత్సరమే వాతావరణ శాఖ హెచ్చరించినప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంతో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయన్నారు. రైతులకు సూచనలు చేయడం, పంటలు మార్పు చేయకపోవడం, ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించలేకపోవడంతో కరవు పరిస్థితులు ఏర్పడ్డాయని తెలిపారు. రాష్ట్రంలో 444 మండలాలు కరవు మండలాలుగా వుండగా సిపిఐ పోరాట ఫలితంగా 107 మండలాలను మాత్రమే కరవు మండలాలుగా ప్రకటించడం జరిగిందని తెలిపారు. కరవు మండలాలుగా ప్రకటించిన వాటిలో నెల్లూరు జిల్లాలో ఒక్క మండలం కూడా లేకపోవడం అన్యాయమన్నారు. జిల్లాలో 35 మండలాలలో 50 శాతం లోపు వర్షపాతం నమోదైందన్నారు. చంద్రబాబుపై పెట్టే శ్రద్దను కాస్త తగ్గించి రాష్ట్రంలో కరవు పరిస్థితులపై దృష్టి పెట్టాలన్నారు. చంద్రబాబు హయాంలో వర్షాలు పడవని జగన్ చెబుతుండేవాడని కానీ తన కాలంలోనూ పడలేదని చెబితే ఆ నింద తనపైకి వస్తుందని వర్షాలు పడకపోయినా కూడా కరవు మండలాలుగా ప్రకటించాల్సిన వాటిని ప్రకటించకుండా చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలోని 18 జిల్లాల్లో సిపిఐ జాతీయ నాయకులు, రాష్ట్ర నాయకులు పర్యటిస్తారన్నారు. అందులో భాగంగా ఈ నెల 10వ తేదిన నెల్లూరు జిల్లాలోని కరవు ప్రాంతాల్లో సిపిఐ జాతీయ కార్యదర్శి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఈశ్వరయ్య, జగదీష్‌లు పర్యటిస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడే వరకు పోరాడుతామని హెచ్చరించారు. వెంటనే కరవు మండలాలు ప్రకటించాలని భారత కమ్యూనిస్టు పార్టీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సమితి తరపున డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి కొప్పార్తి నాగరాజు పాల్గొన్నారు.

## గొర్రెల చోరీకి యత్నం

**వరికుంటపాడు, నవంబర్ 5, ప్రభాతవార్త** : గొర్రెల యజమానిని బెదిరించి గొర్రెలను చోరీకి దుండగులు ప్రయత్నం చేసిన సంఘటన మండలంలోని విరువూరు లో శనివారం చోటుచేసుకుంది. విరువూరు గ్రామానికి చెందిన బత్తల వెంకటరమణ గ్రామ సమీపంలోని పొలంలో గొర్రెల మంద వద్ద కాపాలగా శనివారం రాత్రి నిద్రిస్తుండగా, గుర్తు తెలియని దుండగులు వచ్చి కట్టివేసి, గొంతుపైన కత్తిపెట్టి అరిస్తే చంపుతామనీ బెదిరించారన్నారు. కొంతమంది గొర్రెలను అపహరించేందుకు ప్రయత్నిస్తుండగా అటు వైపు వాహనాలు వెలుతుండడంతో దుండగులు అక్కడి నుండి పరారయ్యారు. వెంటనే ఆయన పోలీసులకు సమాచారం అందించడంతో సంఘటనా స్థలానికి పోలీసులు చేరుకోని చుట్టు ప్రక్కలా పరిశీలించారు. గ్రామాల్లో వరుస చోరిలు చోటుచేసుకుంటుండంతో ప్రజలు భయందోళనకు గురవుతున్నారు.

## పోలింగు కేంద్రాలు తనిఖీ



**వరికుంటపాడు, నవంబర్ 5, ప్రభాతవార్త** : భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ కార్యక్రమములో భాగంగా తహశీల్థార్ నేలపాటి మల్లికార్జున వరికుంటపాడు లోని 88,89 పోలింగు కేంద్రాలను, కనియంపాడు లోని 91 పోలింగు, రామదేవులపాడు 85 పోలింగు కేంద్రాలను తనిఖీ చేసి, బిఎల్వోలకు తగు సూచనలు చేశారు. అలాగే ఆయా కేంద్రాల వద్ద ఉన్న యువ ఓటర్లతో, ఓటర్ల జాబితాపై సందేహాలు ఏమైన ఉన్నాయా అని తహశీల్థార్ నేలపాటి మల్లికార్జున అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమములో బిఎల్వోలు శేషారెడ్డి, సుధీర్‌బాబు, భానుచందర్, యాదాల బాల చెన్నయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా కింగ్ కోహ్లీ జన్మదిన వేడుకలు



**వరికుంటపాడు, నవంబర్ 5, ప్రభాతవార్త** : టీం ఇండియా క్రికెటర్, యువకుల ఆరాధ్య బ్యాట్స్‌మెన్, కింగ్ కోహ్లీ 35 వ జన్మదినం సందర్భంగా మండలంలోని రామదేవులపాడు గ్రామంలో యువత ఘనంగా వేడుకలను నిర్వహించారు. కేకు కట్ చేసి అందరికి పంచిపెడుతూ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, కేరింతల నడుమ తమ ఆరాధ్య క్రికెటర్ విరాట్ కోహ్లీ జన్మదినాన్ని వర్షాన్ని సైతం లెక్క చేయకుండా వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. బ్యాట్ పడితే పరుగుల వరద పారించి, యువకులను అలరిస్తూ ప్రపంచ వ్యాప్తంగా పేరు ప్రఖ్యాతలు సాధించడమే కాకుండా, ఒలంపిక్స్‌లో సైతం క్రికెట్ ఆటను ప్రవేశపెట్టడానికి స్ఫూర్తినిచ్చిన క్రికెటర్ విరాట్ కోహ్లీ అంటే పడి చచ్చే అభిమానాన్ని రామదేవులపాడు యువత చాటుకున్నారు. ఈ కార్యక్రమములో మేకల శ్రీను యాదవ్, మేకల భాస్కర్ యాదవ్, నరేష్, కమల్, నవీన్, నందు, బాలు, కార్తికేయ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీధర్‌నాయుడు సేవలు అభినందనీయం

**కోవూరు, నవంబరు5ప్రభాతవార్త** : తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకుడు గూటూరు శ్రీధర్‌నాయుడు గంగవరం గ్రామం ప్రజలకు ఎవరికి ఏ అవసరం వచ్చినా తనవంతు సహాయం చేస్తూ వారి కష్టసుఖాల్లో పాలు పంచుకుంటూ అందరి మన్ననలు పొందుతున్నారని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటేశ్వర్లురెడ్డి అన్నారు. కోవూరు మండలం గంగవరం గ్రామంలోని శ్రీనివాసపురం గిరిజన కాలనీలో ఆదివారం వారి కుటుంబ సభ్యులు జ్ఞాపకార్థం భారీ స్థాయిలో అన్నదానం కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమాన్ని వెంకటేశ్వర్లురెడ్డి ప్రారంభించారు. రానున్న రోజుల్లో ఈ గ్రామ ప్రజలకు శ్రీధర్‌నాయుడు మరిన్ని సేవలు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నేతలు శివకుమార్, విజయ్, మురళీకృష్ణారెడ్డి, చంద్రారెడ్డి, శ్రీనివాసులు, రామకృష్ణ, బాబు, దయాకర్‌రెడ్డి, మస్తాన్, తదితరులు ఉన్నారు.

## అలహరి జగన్మోహన్‌రావు నేత్రదానం

**కావలి, నవంబరు 5 ప్రభాతవార్త** కావలి పట్టణం మూర్తిశెట్టివారి వీధికి చెందిన అలహరి జగన్మోహన్‌రావు (60) వృద్దాప్యంతో మృతి చెందారు. కుటుంబ సభ్యులు రెడ్‌క్రాస్ సహకారంతో వారి నేత్రాలను దానం చేశారు. నెల్లూరు మోడరన్ కంటి ఆసుపత్రి సిబ్బంది కార్నియాలను సేకరించారు. ఈ సందర్భంగా జగన్మోహన్‌రావు కుమారుడు సాయికుమార్ మాట్లాడుతూ ఇది తమ కుటుంబంలో జరిగిన మూడవ నేత్రదానమని తెలిపారు. తమ నాయనమ్మ, సోదరుడు కూడా నేత్రదాతలని చెప్పారు. చనిపోయిన వారి నేత్రాలను కాటికి పంపకుండా కార్నియాలను దానం చేసి ఇద్దరు అంధులకు చూపు కల్పించడం తమకు ఆనందంగా వుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కావలి రెడ్‌క్రాస్ చైర్మన్ డి.రవిప్రకాష్, కుటుంబ సభ్యులు అలహరి సుబ్బారావు, సాయి సుమంత్, మోడరన్ కంటి ఆసుపత్రి టెక్నీషియన్ వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం తన తీరు మార్చుకోవాలి




**వరికుంటపాడు, నవంబర్ 5, ప్రభాతవార్త** : రాష్ట్రంలో ఉన్న ఉపాధ్యాయుల పట్ల ప్రభుత్వం తన తీరును మార్చుకోని, ఉపాధ్యాయులకు అండగా నిలవాలనీ యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వివి శేషులు అన్నారు. ఆదివారం స్థానిక ఉన్నత పాఠశాలలో యూటిఎఫ్ మండల కౌన్సిల్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో పాల్గొన్న యూటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు వివి శేషులు మాట్లాడుతూ పిఆర్‌సి బకాయి లను, డిఎ, అరియర్స్‌ను వెంటనే చెల్లించాలనీ డిమాండ్ చేశారు. ప్రభుత్వం ప్రాధమిక విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేస్తూ 3,4,5 తరగతులను ఉన్నత పాఠశాలలో విలీనాన్ని పున: పరిశీలించి, ప్రాధమిక పాఠశాల లోనే ఆ తరగతులను నిర్వహించాలన్నారు. ప్రతి నెల ఒకటో తేది నే జీతాలు చెల్లించాలనీ కోరారు. అనంతరం మండల శాఖ నూతన కమీటీ నీ ఎన్నికల ప్రధాన అధికారి ఎడపల్లి తిరుపతయ్య ఆధ్వర్యంలో ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షుడు గా పి.వెంకటేశ్వర్లు, అధ్యక్షులు ఎల్‌వి.నారాయణ, ప్రధాన కార్యదర్శి గా వివి సుబ్రమణ్యం, సహాధ్యక్షులుగా పి.రాధాకృష్ణ, ఎస్.నిర్మల, కోశాధికారి గా డి.చంద్రమౌళి, మహిళా కన్వీనర్ గా రావెళ్ళ భవానీ, కో కన్వీనర్ కె.భువనేశ్వరి, జిల్లా కౌన్సిలర్లుగా కె.చంద్రశేఖర్ రెడ్డి, షేక్ కరిముల్లా, జి.హజరత్, ఆర్.నాగార్జున, ఎస్.హరిశ్చంద్రప్రసాద్, కెవి కాంతారావు, కె.హేమలతాలను ఎన్నుకున్నారు. సమావేశానికి హాజరైన మహిళ ఉపాధ్యాయునీలు ధరించిన వస్త్ర ధారణ ప్రత్యేక ఆకర్షణ గా నిలిచింది. ఈ కార్యక్రమములో జిల్లా ప్రధాన కార్యదర్శి జివి చలపతి శర్మ, నాయకులుచంద్రశేఖర్‌రెడ్డి, ఈ.బాల రాఘవయ్య, షేక్ కరిముల్లా, స్థానిక నేతలు పి.మాలకొండయ్య, డి.వెంకటేశ్వరరావు, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారు.

## డిసెంబర్ 9 వరకు ఓటు నమోదు చేసుకోవచ్చు



**కోవూరు, నవంబరు5ప్రభాతవార్త** : కోవూరు నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాల్లో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును డిసెంబర్ 9వరకు నమోదు చేసుకోవచ్చని కోవూరు ఎన్నికల ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి, నుడా వైస్ చైర్మనన బాపిరెడ్డి అన్నారు. కోవూరులోని తహసీల్దార్ కార్యాలయంలో ఆదివారం ఆయన తహసీల్దార్‌కు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటికే నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో నూతన ఓటర్ల జాబితాకు సంబంధించి డ్రాఫ్ట్ పబ్లికేషన్ చేయడం జరిగిందన్నారు. దీనిపై ఏమైనా సందేహాలు ఉంటే ఓటర్లు సంబంధిత పోలింగ్ కేంద్రాలకు సంబంధించిన బీఎల్‌వోలకు సమాచారం ఇవ్వాలన్నారు. ముఖ్యంగా మృతులకు సంబంధించి ఓటర్ల జాబితాలో తొలగించే సమయంలో పూర్తిస్థాయిలో తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఒక కుటుంబంలోని వారు వివిధ పోలింగ్ స్టేషన్లలో ఓటర్లుగా ఉంటే 8ఏ ద్వారా వారు దరఖాస్తు చేసుకుంటే వారందరినీ ఒకే పోలింగ్ బూత్‌లో చేర్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. నూతన ఓటర్లు ప్రభుత్వం కల్పించిన ఈ మంచి అవకాశాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ సందర్భంగా ఆయన తహసీల్దార్ కార్యాలయంలో పలు రికార్డులు పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. పద్మజ, ఎలక్షన్ డిప్యూటీ తహసీల్దార్ మధు, సీనియర్ అసిస్టెంట్ సుధా, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య ఉన్నారు.

## మారకపోతే మీకే ఇబ్బందులు



**కోవూరు, నవంబరు5ప్రభాతవార్త** : కోవూరు పోలీస్ స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాలకు చెందిన అనుమానితులుగా, రౌడీలుగా, కేడీలుగా రికార్డుకెక్కిన వారు ఇకనైనా మారకపోతే మీకే ఇబ్బందులు తప్పవని కోవూరు ఎస్సై రంగనాథ్ గౌడ్ పేర్కొన్నారు. కోవూరులోని పోలీస్‌స్టేషన్ ప్రాంగణంలో ఆదివారం జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు రౌడీమేళా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విధంగా రికార్డుకెక్కిన వారు తమ తప్పును తెలుసుకుని మంచి ప్రవర్తనతో ముందుకు సాగాలని పేర్కొన్నారు.

## సుధాకర్‌రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్యే



ఆత్మకూరు, నవంబర్5, ప్రభాతవార్త : మండలంలోని మహిమలూరుకు చెందిన చింతపల్లి సుధాకర్‌రెడ్డిని ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్‌రెడ్డి పరామర్శించారు. ఆదివారం మహిమలూరులో శంకర్‌నేత్రాలయం వారి వైద్యశిబిరానికి వచ్చిన ఎమ్మెల్యే అనంతరం చింతలపల్లి సుధాకర్‌రెడ్డి నివాసానికి వెళ్ళి ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులతో ఎమ్మెల్యే మాట్లాడి ధైర్యం చెప్పారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయాలి



**సైదాపురం, నవంబర్ 5, ప్రభాతవార్త** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందా కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు ఈనెల 11వ తేదీన హైదరాబాద్‌లో జరగబోయే మాదిగ విశ్వరూపం మహాసభను జయప్రదం చేయాలని జిల్లా ఎమ్మార్పీఎస్ కోకన్వీనర్ సూరిపాక ఉదయ్‌కృష్ణ మాదిగ పిలుపునిచ్చారు. ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు వీరరాఘవులు ఆధ్వర్యంలో మండల కేంద్రమైన సైదాపురంలో ఆదివారం ఎమ్మార్పీఎస్ నాయకులు సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ కోసం గత 30 సంవత్సరాలు పోరాటాలు జరుగుతున్నాయని, ఈపోరాటం చివరి దశకు చేరుకున్న సందర్భంగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపు మేరకు జరగనున్న మాదిగ విశ్వరూపం మహాసభకు మండలంలో ఉన్న మాదిగలు ప్రతి గ్రామం నుండి వచ్చి పాల్గొని జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌ఎఫ్, ఎంఎస్‌పీ నాయకులు, విద్యార్థులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## కార్తీకమాసం పూర్తయ్యేంతవరకు అయ్యప్పలకు అన్నదానం



కోవూరు, నవంబరు5ప్రభాతవార్త : కోవూరులోని నాగవరపమ్మ దేవస్థానంలో హరిహరపుత్ర సమాజం పర్యవేక్షణలో రైతు నేత మల్లికార్జున్‌రెడ్డి ఆధ్వర్యంలో దాతల సహకారంతో కార్తీకమాసం పూర్తయ్యేంతవరకు అయ్యప్పలకు అన్నప్రసాద కార్యక్రమం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అయ్యప్పదీక్ష ధరించిన వారు ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాల న్నారు. ఆదివారం అయ్యప్పల అన్నదాన కార్యక్రమానికి ఉభయకర్తలుగా శివారెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి, సుమతి, అరుణలు వ్యవహరించారు. రుత్వికులు శేఖర్‌స్వామి, సుబ్బయ్య స్వామి, తదితరులు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**కోవూరు, నవంబరు5ప్రభాతవార్త** : కోవూరు పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాల, పీఆర్ కాలనీలోని ప్రాథమిక పాఠశాలలోని పోలింగ్ కేంద్రాలను ఆదివారం కోవూరు ఎన్నికల ఇన్‌చార్జి ప్రత్యేక అధికారి, నుడా వైస్ చైర్మనన బాపిరెడ్డి పరిశీలించారు. ఈ పోలింగ్ కేంద్రాల్లో నీటి వసతి, విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు తదితర సదుపాయాలు ఉన్నాయా లేవా అని నిశితంగా పరిశీలించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ రమణయ్య, సీనియర్ సహాయకులు కిరణ్ ఉన్నారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమానికి తరలిరండి



ఉదయగిరి, నవంబర్5, ప్రభాతవార్త ఉదయగిరి మండలంలో నియోజకవర్గ ఎమ్ఆర్‌పిఎస్ కో ఇన్‌చార్జి సభ్యులు బెజవాడ బాలగురవయ్య మాదిగ ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురువయ్య మాట్లాడుతూ ఎమ్ఆర్‌పిఎస్ నాయకులు, అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నవంబర్ 14వ తేదీన హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ఇంటింటి కరపత్ర కార్యక్రమాన్ని ఆయన ఆదేశాల మేరకు నిర్వహిస్తున్నామని తెలిపారు. అనాది కాలంగా మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని రాజకీయ పార్టీలకు ఎన్నిసార్లు విన్నవించుకున్నా తగిన ఫలితం లేకపోవడంతో మంద కృష్ణ మాదిగ చేసిన ధర్నాలు ఆందోళనలకు సానుకూలంగా స్పందించిన బిజెపి ప్రభుత్వం వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెడతామని హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ నెల 14వ తేదీన జరిగే బిజెపి భారీ బహిరంగ సభలో మందకృష్ణ మాదిగను ఆహ్వానించిన బిజెపి నాయకులు వర్గీకరణపై చర్చిద్దామని తెలపడం జరిగింది. ఎమ్ఆర్‌పిఎస్ లక్ష్యం జనాభా ప్రాతిపదికన ఎస్సీ వర్గీకరణ చేయాలని అందుకే ఎమ్ ఆర్‌పిఎస్ ఆధ్వర్యంలో గత 29సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం మందకృష్ణ మాదిగ చేశారని తెలిపారు. 76ఏళ్ల స్వాతంత్ర భారతంలో ఎన్నో ప్రభుత్వాలు ఎందరో పాలకులు మారారని కానీ మాదిగ కులాల తలరాత మాత్రం మారలేదని తెలిపారు. ఎస్సీ ఉమ్మడి రిజర్వేషన్ మాదిగ, ఉపకులాల ప్రజలకు తీవ్ర అన్యాయం జరిగిందని ఇకపై ఈ అన్యాయం జరగకుండా చర్యలు తీసుకోవాలని 1965లో కేంద్ర ప్రభుత్వం నియమించిన లోకూర్ కమిషన్ కేంద్ర ప్రభుత్వానికి నివేదిక ఇచ్చిందని తెలిపారు. కాబట్టి ఎస్సీ వర్గీకరణపై చావో రేవో తేల్చుకోవాల్సిన సమయం ఆసన్నమైందని ఈ నెల 14న జరిగే చలో హైదరాబాద్ కార్యక్రమానికి మాదిగలు భారీగా తరళి రావాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నల్లిపోగు హజరత్ మాదిగ, మధుకిరణ్‌మాదిగ, రమణయ్య మాదిగ, మరియదాసు, పెంచలయ్య తదితరులు పాల్గొన్నారు.

## అతిధి గృహాన్ని ఆదుకోండి



**ఉదయగిరి, నవంబర్5, ప్రభాతవార్త** ఉదయగిరి మండలంలోని గండిపాలెం రోడ్డులో గల ఇరిగేషన్‌శాఖకు సంబంధించిన అతిధి గృహం కొన్ని సంవత్సరాల నుండి పాడుబడి శిధిలావస్థకు చేరుకుంది. ఉదయగిరిలో రాజకీయ నాయకులు నుండి ప్రభుత్వ అధికారుల వరకు ఎంతో మందికి విశ్రాంతినిచ్చిన అతిధి గృహం నేడు అవిశ్రాంతంగా శిధిలావస్థలో ఉందని ప్రజలు వాపోయారు. నేదురుమల్లి జనార్ధన్‌రెడ్డి నుండి కంభం విజయరామిరెడ్డి, బొల్లినేని రామారావు, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి లాంటి మహా రాజకీయ నేతలను ఉదయగిరికి పరిచయమైంది ఈ అతిధి గృహంలో నుండేనని కానీ నేడు ఏ రాజకీయ నాయకులు కూడా అతిధి గృహం యొక్క బాగోగులను పట్టించుకోవడం లేదని, మందుబాబులకు, అసాంఘీక కార్యక్రమాలకు అపరిశుభ్ర పరిస్థితులలో తన వైభవాన్ని పొగొట్టుకుని దీనమైన స్థితిలో భవనం ఉందని తెలిపారు. ఈ అతిధి గృహం విషయమై ఇరిగేషన్ డిఈచంద్రమౌళిని వివరణ కోరగా పాడుబడిన భవనం స్థానంలో వేరే కొత్త భవనాన్ని కట్టించడానికి ఆర్‌అండ్‌బి శాఖ నుండి అనుమతులు తీసుకున్నామని 40నుండి 50లక్షల రూపాయల వ్యయంతో కొత్త భవనాన్ని నిర్మించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేస్తున్నామని తెలిపారు.

## రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నెల్లూరు నవంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** ఇండియన్ రెడ్‌క్రాస్ సైసొటీ నెల్లూరు జిల్లా శాఖ చైర్మన్ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆదేశాలతో అడ్వైజర్ సిహెచ్ జనార్ధన్‌రాజు, రెడ్‌క్రాస్ మేనేజింగ్ కమిటీ సభ్యులు యు మురళీకృష్ణ, కన్వీనర్, రెడ్‌క్రాస్ జనరిక్ మెడికల్ షాపు ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని చింతారెడ్డిపాళెంలోని అలహరినగర్‌లో నిర్వహించారు. ఈ శిబిరంలో దంత, ఎముకలు, నరాలు, చెవిలకు జనరల్ మెడిసన్ వైద్యులతో దాదాపు 200మందికి వైద్య పరీక్షలు చేసి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సహకరించిన ఐ ఇన్‌స్టిట్యూట్ ఎల్వి ప్రసాద్, స్మైల్ గ్రూప్ ఆఫ్ డెంటలహస్పిటల్స్ ప్రైవేట్ లిమిటెడ్ డాక్టర్ కిరణ్, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ అనూషలను రెడ్‌క్రాస్ కమిటీ అభినందించారు. మెడికల్ క్యాంపుకు వచ్చిన ప్రజలకు రక్తం అవశ్యకత, రక్తదానంపై అవగాహన కల్పించడంతో, అక్కడకు వచ్చిన 20మంది రక్తదానం చేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ అజయ్‌బాబు, రెడ్‌క్రాస్ బ్లడ్ సెంటర్ కన్వీనర్ టి భాస్కర్, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ కన్వీనర్ ఏ సాయిరాం, కన్వీనర్ మోగ్గు, పాండు, ఏఆర్‌వి సెంటర్, జివి రవికుమార్, రెడ్‌క్రాస్ మెంబర్, సిబ్బంది పాల్గొన్నారు.

## బాబు షూరిటి..భవిష్యత్తు గ్యారెంటీ



**బుచ్చి నవంబర్ 5 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం నగరపాలక పంచాయితీలో 2 వవార్డు కౌన్సిలర్ జూగుంట కళ్యాణ్,టిడిపి నాయకులు జూగుంట పురుషోత్తమ్ నేతృత్వంలో బాబు షూరిటి..భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. 14,16 వార్డులలో నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కళ్యాణ్ తో ఆంధ్రరాష్ట్రం అభివృద్ధి చెందాలంటే చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రి కావాలని ఆయన పిలుపునిచ్చారు.ప్రజలు కూడాబాబు వస్తే భవిష్యత్తుకు గ్యారెంటు వస్తుందని ఆలోచిస్తున్నారని ఆయన తెలిపారు.యువతకు ఉద్యోగాలు, ఏడాదికి మూడు సిలిండర్లు, తల్లివందనం, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాలు,మహాశక్తి పేరుతో మహిళలకు పెద్ద పీట,బాబువస్తే జాబ్, యువతకోసం యువగళం నిధులు ఇలా అనే కార్యక్రమాలు అమలు చేస్తు ఆంధ్రరాష్ట్రాన్ని దేశంలో అభివృద్ధిలో అగ్రగామి చేస్తారని అన్నారు.ఈకార్యక్రమం గురించి ప్రజలకు పూర్తి స్దాయిలో వివరిస్తు ముందుకు సాగారు. ప్రజలందరు చంద్రబాబును ఆదరించాలని ఆయన కోరారు.ఈకార్యక్రమంలో జూగుంట మోహన్, టిడిపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## డాక్టర్ పాదర్తి నాగరాజుకు నంది అవార్డు ప్రధానం



**కావలి రూరల్, నవంబరు 5 ప్రభాతవార్త** వంశీ(బర్కిలీ) ఇంటర్నేషనల్, కళా నిలయం సాంస్కృత సంఘ సేవా సంస్థ ఆధ్వర్యంలో దాదా సాహెబ్ ఫాల్కే అవార్డు గ్రహీత డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు శతజయంతి వేడుకలను పురస్కరించుకుని హైదరాబాద్ చిక్కడపల్లి శ్రీ త్యాగరాజ గానసభ ప్రధాన వేదికలో సినీ రంగం. సేవా రంగంలో విశిష్ట సేవలు చేసిన ప్రముఖులలో ఒకరైన కావలి పట్టణానికి చెందిన డాక్టర్ పాదర్తి నాగరాజుకు నంది అవార్డు ప్రధానం చేశారు. తెలంగాణా బిసి కమిషన్ ఛైర్మన్ వంశీరామరాజు, దైవజ్ఞ శర్మ, శంకరాభరణం మూవీ ఝాన్సీ, ప్రముఖ సినీ సీనియర్ హీరోయిన్ కృష్ణకుమారి, సుడిగుండాలు మూవీ సంధ్యారాణి, జబర్దస్త్ అప్పారావు, ప్రముఖ దర్శకులు అల్లాని శ్రీధర్,సీనియర్ నటులు కత్తి కాంతారావు తనయుడు రాజా, తాడేపల్లి రామకృష్ణ, విజయలక్ష్మిలు పాల్గొని పాదర్తి నాగరాజును అభినందించారు. నంది అవార్డు అందుకున్న నాగరాజును పలువురు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా మల్లిఖార్జున




**నెల్లూరు టౌన్, నవంబర్ 5, ప్రభాతవార్త** ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా భువనగిరి మల్లిఖార్జున ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నెల్లూరు నగరంలోని దేవాంగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఆల్ ఇండియా వీవర్స్ ఫెడరేషన్ నెల్లూరు జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులుగా ఎన్నికైన మల్లిఖార్జున్‌తో పాటు జిల్లా కమిటీ సభ్యులుగా ఎన్నికైన వారందరిని పూలమాల, శాలువాతో ఘనంగా సన్మానించారు. నెల్లూరు జిల్లా దేవాంగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులుగా డాక్టర్ మన్నెం సతీష్ మాట్లాడుతూ ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులుగా కోవూరుకు చెందిన భువనగిరి మల్లిఖార్జున ఎన్నికయ్యారన్నారు. వీరితో పాటు నెల్లూరుకు చెందిన చప్పరం మల్లిఖార్జున, మోపూరుకు చెందిన పముజుల సురేష్, నారాయణరెడ్డి, పేటకు చెందిన మధిర దయాకర్, నెల్లూరుకు చెందిన గందే వెంకటేశ్వరరావు, పామూరుకు చెందిన కర్ణ కమలాకర్, ములుముడికి చెందిన గౌర బత్తిన సుధాకర్, మడమనూరుకు చెందిన తాళ్ళ నాగరాజు ఎన్నికైనందుకు ఆనందంగా ఉందన్నారు. వీరందరికి దేవాంగ సంక్షేమ సంఘం వారు, ఆలిండియా వీవర్స్ ఫెడరేషన్ జిల్లా కమిటీలోకి ఎన్నికైన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. వీవర్స్ ఫెడరేషన్‌కు మంచి గుర్తింపు తీసుకురావాలన్నారు. దేవాంగ సంక్షేమ సంఘం నెల్లూరులో ఏర్పడి సంవత్సరమైన సందర్భంగా దేవాంగ సంక్షేమ సంఘం కార్యాలయంలో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. దేవాంగ సంక్షేమ సంఘం దేవాంగుల అభివృద్ధికి, సంక్షేమానికి పాటుపడుతున్నామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏఐడబ్ల్యూఎఫ్ కౌన్సిలింగ్ నెంబరు పముజుల హరి, నెల్లూరు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ మన్నెం సతీష్, అసోసియేట్ అధ్యక్షులు సజ్జ వెంకట సురేష్, ప్రధాన కార్యదర్శి పముజుల శంకరయ్య, కోశాధికారి కొండా మాధవయ్య, సంయుక్త కార్యదర్శి జక్కల సురేష్, పముజుల నాగేశ్వరరావు, మాదన, ఉదయభాస్కర్, గౌరబత్తిన శివకుమార్, కన్నా రవీంద్ర, చప్పరం మల్లిఖార్జున, బైన వీరస్వామి తదితరులు పాల్గొన్నారు.

## సైన్స్‌పై ఆసక్తిని పెంపొందించేందుకు చెకుముకి దోహదం



**కావలి రూరల్, నవంబరు 5 ప్రభాతవార్త** విద్యార్థులలో సైన్స్ పట్ల ఆసక్తిని పెంపొందించడానికి చెకుముకి ఎంతో దోహదపడుతుందని జనవిజ్ఞాన వేదిక కావలి పట్టణ గౌరవాధ్యక్షులు డాక్టర్ బెజవాడ రవికుమార్ తెలిపారు.కావలి పట్టణ జనవిజ్ఞాన వేదిక అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో స్థానిక కన్యకా పరమేశ్వరి గుడి వీధిలోని రవి నర్సింగ్ హోమ్‌లో ఆదివారం 2023-24 సంవత్సరానికి చెకుముకి సైన్స్ సంబరాల గోడ పత్రికను ఆవిష్కరించారు. అనంతరం డాక్టర్ బెజవాడ రవికుమార్ మాట్లాడారు. విద్యార్థులలో శాస్త్రీయ దృక్పదాన్ని పెంపొందించేందుకు జనవిజ్ఞాన వేదిక నిరంతరం కృషి చేస్తుందన్నారు. విద్యార్థులు చదువుతో పాటు పర్యావరణం, సమాజం పట్ల అవగాహన పెంపొందించుకుని సైన్స్‌ను నిత్య జీవితానికి అనువదించుకోవడం నేర్చుకోవాలని తెలిపారు. పట్టణ అధ్యక్షులు తోట వెంకటేశ్వర్లు మాట్లాడుతూ సైన్స్ సంబరాలు నాలుగు స్థాయిల్లో నిర్వహించడం జరుగుతుందన్నారు. నవంబరు 10వ తేది పాఠశాల స్థాయిలో, డిసెంబరు 30న మండల, పట్టణ స్థాయిలో, డిసెంబరు 17న జిల్లా స్థాయిలో, 2024 జనవరి 27, 28 తేదీలలో రాష్ట్ర స్థాయిలో పోటీలు జరుగుతాయని తెలిపారు.విద్యార్థులు ఈ పోటీలను వినియోగించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జెవివి పట్టణ ప్రధాన కార్యదర్శి గాదిరెడ్డి హరనాథ్, టి.సుబ్బరాయశర్మ, జిల్లా నాయకులు పాపిశెట్టి జానకిరామ్, జి.కళ్యాణి, ఉపాధ్యక్షులు శ్రీకర్ల వెంకయ్య, ఎస్.కె.ఖాదర్‌బాషా, కె.హరినారపరెడ్డి, జి.కల్లయ్య,కార్యదర్శులు సి.శారద, గాదిరెడ్డి మురళికృష్ణ, కె.జాన్, కార్యవర్గ సభ్యులు యం.వి.ఎన్.ప్రసాద్, అమిరిశెట్టి హజరత్తయ్య, ఎస్.కె.ఖాదర్‌బీ, ఎస్.కె.జమీర్, మండవ వెంకట రమణయ్య, ఎస్.రమణయ్యలు పాల్గొన్నారు.

## దేవాంగ కులస్తుల అభివృద్ధికి ప్రత్యేక చొరవ




**కోవూరు, నవంబరు5ప్రభాతవార్త :** ఆలిండియా చేనేత సంక్షేమ సంఘం నెల్లూరు జిల్లా అధ్యక్షులుగా ఎంపికైన కోవూరుకు చెందిన భువనగిరి మల్లికార్జునను సంక్షేమ సంఘం జిల్లా కార్యాలయంలో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మల్లికార్జున మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఉన్న దేవాంగుల కులస్తులతో కలిసి పనిచేస్తానన్నారు. అందుకు జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం సహాయ సహకారాలు ఉండాలని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. ఇప్పటికే తమ సంఘం ద్వారా అనేక సామాజిక సేవా కార్యక్రమాలను చేపడుతూనే ఉన్నామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా దేవాంగ సంక్షేమ సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎం. సతీష్, అసోసియేషన్ అధ్యక్షుడు ఎస్. వెంకట సురేష్, గౌరవాధ్యక్షుడు పి. నాగేశ్వరరావు, ప్రధాన కార్యదర్శి పి. శంకరయ్య, కోశాధికారి కె. మాధవయ్య, కార్యవర్గ సభ్యులు ఉన్నారు. ఈ సందర్భంగా నూతనంగా ఎంపికైన కార్యవర్గాన్ని శాలువా, పూలమాలతో ఘనంగా సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కోవూరు దేవాంగ సంక్షేమం అధ్యక్షుడు జి. వెంకట నాశ్వరరావు, పి. శ్రీనివాసులు, పి. రవి, జె. మధు, సురేష్, సుదర్శన్‌బాబు, సుధాకర్‌లు ఉన్నారు.

## పోలింగ్ కేంద్రాల పరిశీలన



**కోవూరు, నవంబరు5ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద ఆదివారం నూతన ఓటర్ల నమోదుకు శని, ఆదివారాల్లో ప్రత్యేక ఏర్పాటు చేపట్టారు. ఆదివారం జెబీఆర్‌లో ఉన్న పోలింగ్ కేంద్రాన్ని కోవూరు తహసీల్దార్ ఎం. పద్మజ పరిశీలించారు. మొత్తం 1120 మంది నూతనంగా ఓటు నమోదుకు దరఖాస్తు చేసుకున్నారని ఈ సందర్భంగా తహసీల్దార్ తెలిపారు. బూత్ లెవల్ అధికారులు ఉన్నారు.

## బాధితునికి సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కును అందించిన ఎమ్మెల్సీ పర్వతరెడ్డి



**నెల్లూరు,నవంబరు5 ప్రభాతవార్త-విద్య** రోడ్డుప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ మృతి చెందిన ఇంటర్ విద్యార్థి శశాంక్ తల్లిదండ్రులకు సిఎం రిలీఫ్ ఫండ్ నుండి విడుదలైన రూ.4.5 లక్షల చెకు ్కను ఆదివారం తూర్పురాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్‌రెడ్డి ఆయన కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ మాట్లాడుతు గూడూరుకు చెందిన గిరిధర్ కుమారుడు శశాంక్ ఇటీవల రోడ్డు ప్రమాధంలో తీవ్రంగా గాయపడటం జరిగిందన్నారు. అపోలో, నారా యణ వైద్యశాలల్లో ఎంతో ఖరు ్చతో కూడాకున్న వైద్యాన్ని శశాంక్‌కు అందిచిన ప్రయోజనం లేకపోయిందన్నారు.వైద్యం కోసం ఏంతో ఖర్చు చేసి ఇబ్బందులు ఎదు ర్కొంటున్న గిరిధర్‌ను ఆదుకోవాలనే ఉద్దేశ్యంతో సిఎం రిలీఫ్ ఫండ్‌కు ధరఖాస్తు చేశామని స్పందించిన ముఖ్యమంత్రి వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డి వైద్యఖర్చుల్లో కొద్దిబాగమైన 4.5 లక్షలను మంజూరు చేయటం జరి గిందన్నారు. మృతి చెందిన శశాంక్‌ను తిరిగి తీసుకురాలేక పోయినా ఈ నగదు బాదిత కుటుంబానికి కొంత ఓదార్పును ఇస్తుందని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఉదయగిరిలో ఆటోనగర్‌ను ఏర్పాటు చేయండి



ఉదయగిరి,నవంబర్5,ప్రభాతవార్త నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని గండిపాలెం రోడ్డులో గల మెకానిక్ షెడ్‌ల దగ్గర ఉదయగిరి నియోజకవర్గ సమన్వయ కర్త,ఎమ్మెల్యే అభ్యర్థి మేకపాటి రాజగోపాల్‌రెడ్డి మెకానిక్‌లతో కలిసి సరదాగా కాసేపు గడిపారు.వారు ఈ సందర్భంగా ఆయన దృష్టికి పలు సమస్యలు తీసుకుని రావడం జరిగిందని తెలిపారు.ముఖ్యంగా వాహనాలు రిపేర్ల కొరకు ఉదయగిరిలో ఆటోనగర్‌ను ఏర్పాటు చేయాలని తద్వారా గండిపాలెం రోడ్డులో రిపేర్ వాహనాలు నిలబడకుండా ఉంటాయని ట్రాఫిక్ సమస్య చాలా వరకు తగ్గుతుందని తెలిపారు.దాదాపు 4ఎకరాలు స్థలంలో ఆటోనగర్‌ను ఏర్పాటు చేసి ఇస్తే మెకానిక్ షాపులు వారు అందరం అక్కడికి వెళ్లి పనులు చేసుకుంటామని తెలిపారు.అందుకు సానుకూలంగా స్పందించిన ఆయన త్వరలోనే సమస్యను పరిష్కరించే దిశగా ప్రతిపాదనలు సిద్ధం చేసి సమస్యను ఖచ్చితంగా తీరుస్తానని వారికి హామీ ఇచ్చారు.సమస్య పట్ల సానుకూలంగా స్పందించడం వలన మేకపాటి రాజగోపాల్‌రెడ్డికి మెకానిక్‌లు,వ్యాపారస్తులు,కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ముస్లిం నాయకులు గాజుల షర్ఫుద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీకి రాజకీయ సమాధి కడతాం




**నెల్లూరు నవంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** రానున్న సార్వత్రిక ఎన్నికల్లో దళితులందరూ ఏకమై వైసీపీకి రాజకీయ సమాధి కడతామని తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కువ్వారపు బాలాజీ, నగర అధ్యక్షుడు అరవ కిషోర్, మాజీ కార్పొరేటర్ ప్రశాంత్‌లు హెచ్చరించారు. ఎన్టీఆర్ జిల్లాలో వైసీపీ నేతల చేతల్లో దాడికి గురైన దళిత యువకుడి శ్యామ్‌కి మద్దతుగా ఆదివారం నగరంలోని వైసీపీకి వ్యతిరేకంగా మాజీమంత్రి పొంగూరు నారాయణ, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి ఆదేశాలతో భారీ ఎత్తున నిసరన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ప్రతినిత్యం దళితులపై దాడులు పెరిగిపోతున్నాయని మండిపడ్డారు. టీడీపీ హయాంలో దళితులకు తగుప్రాధాన్యత ఇచ్చారన్నారు. దళితుల ఓట్లతో అందలమెక్కిన జగన్ దళితుల ఆత్మగౌరవాన్ని కలరాస్తున్నాడని మండిపడ్డారు. మాస్క్ లేదని అడిగిన డాక్టర్ సుధాకర్‌పై జరిగిన అకృత్యాలను వారు గుర్తుచేశారు. కృష్ణాజిల్లాలో దళిత యువకుడిపై జరిగిన దాడి ఎమ్మెల్యేలు, మంత్రులు ఇది ఏమిటని ప్రశ్నించకపోవడం దారుణ మన్నారు. ఇప్పటికైనా దళితులందరూ ఏకమై రానున్న 2024 సార్వత్రిక ఎన్నికల్లో జగన్‌ని ఇంటికి పంపించి చంద్రబాబుని సీఎం చేసుకుంటేనే దళితులకి తగు ప్రాధాన్యత ఉంటుందని పిలుపునిచ్చారు. ఈ నిరసనలో నగర అధ్యక్షుడు మామిడాల మధు, రాష్ట్ర ఎస్సీ సెల్ కార్యదర్శి కువ్వారపు నాగేశ్వరరావు, కనపర్తి గంగాధర్, బీసీ బాబు, మంగమ్మ, కాయల తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి ఓక్కరు వారి ఓటును సరిచూకోవాలి

నెల్లూరు,నవంబరు5 ప్రభాతవార్త-విద్య ప్రతి ఒక్కరు వారి వారి డివిజన్స్ పరిదిలోని పోలింగ్ బూత్‌లలో ఓటు ఉందోలేదో సరిచూసుకోవాలని జనసేన పార్టీ జిల్లా అధ్యక్షులు మనుక్రాంత్ చెన్నారెడ్డి పేర్కొన్నారు. ఆదివారం ఆయన నగరంలోని వివిధ డివిజన్‌లలోని పోలింగ్ బూత్ లను పరిశీలించారు. ఈ సందర్భంగా మనుక్రాంత్‌చెన్నారెడ్డి మాట్లాడుతు జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్నీ పోలీంగ్‌బూత్‌లలో నిన్న ఈ రోజు స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించటం జరిగిందన్నారు. ఆయా పోలీంగ్ బూత్‌లలో ఓటర్ల జాబితాతోపాటూ బిఎల్‌ఓలు అందుబాటులో ఉన్నారా లేదా అనే అంశాన్ని కూడా పరిశీలించటం జరిగిందన్నారు. ఓటర్లు వారి ఓట్లను పరిశీలించుకుంటే ఓటు లేని వారు ఎన్నికల్లోపు మళ్లీ నూతన ఓటు పొందే హక్కు ఉంటుందన్నారు. అనంతరం బిఎస్‌ఓలను అడిగి నూతన ఓటర్ల జాబితా, మార్పులు చేర్పులను తదితర అంశాలను ఆయన అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ డివిజన్ ఇన్చార్జ్‌లు తదితరులు పాల్గొన్నారు.

## రెడ్ల నూతన భవనానికి పలువరు విరాళాలు



**నెల్లూరు కార్పొరేషన్,నవంబ ర్5,ప్ర భాతవార్త** నెల్లూరు నగరంలో నూ తనంగా ఏర్పాటు చేయబోవు రెడ్ల ఐక్య వేదిక భవనానికి పలువరు రెడ్ల విరాళాలు ప్రకటించారని నిర్వహకులు పేర్కొన్నారు.ఆదివానం నెల్లూరు నగరం,బీవీనగర్‌లోని సంఘమిత్ర విద్యాలయంలో రెడ్ల ఐక్య వేదిక కా ర్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్మల నరసింహారెడ్డి ,హైటెక్ రమణారెడ్డి,సంఘమిత్ర రవీంధర్‌రెడ్డి,బీవీరెడ్డి,చిన్నారెడ్డి శ్రీనివా సులు,గుండాల ప్రతాప్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా తిరుపతి నుంచి సుమతి రెడ్డి,చిత్తూరు,తిరుపతి,గుడూరు,కా వలి,రాజ మండ్రి, విజయవాడ ,గుంటూరు, విశాఖ ప ట్నం,తాడేపల్లిగూడెం నుంచి వచ్చిన రెడ్డి సంఘ అధ్యక్షు లు,సభ్యులు పాల్గొని రెడ్ల అభివృద్ధికి సూచనలు,సలహాలు ఇచ్చారు.

## వింజమూరులో అయ్యప్పస్వామి విగ్రహ ప్రతిష్ట



**వింజమూరు,నవంబర్5,ప్రభాతవార్త** :వింజమూరులోని ప్రసన్నారెడ్డినగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన హరిహరపుత్ర అయ్యప్పస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ట మహోత్సవాలు అంగరంగ వైభంగా జరుగుతున్నాయి. ఆదివారం స్థానిక ఆలయం వద్ద విగ్రహ ప్రతిష్ట , కుంభాభిషేకం లో భాగంగా ముందుగా హోమం నిర్వహించారు. సాయంత్రం జలాధివాస కార్యక్రమాలను నిర్వహించారు. ఆలయంలో నూతనంగా ఏర్పాటు చేయనున్న దేవతా విగ్రహాలకు జలాదివాసం చేశారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప గురుస్వాములు , మాలదారులు పర్యవేక్షించారు. భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. తీర్థప్రసాదాలను స్వీకరించారు.

## దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు జగన్ తొత్తులా

**నెల్లూరు నవంబర్ 5, ప్రభాతవార్త-వైద్యం** దళితులపై దాడులు చేస్తున్నా, దాడి చేస్తున్న వారిపై చట్ట పరమైన చర్యలు తీసుకోకుండా అధికార పార్టీలో ఉన్న దళిత ఎమ్మెల్యేలు, మంత్రులు ప్రజా ప్రతినిధులా లేక జగన్ పెట్టుకున్న తొత్తులాని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జన్ని రమణయ్య, రాష్ట్ర అధికార ప్రతినిధి మాతంగి కృష్ణలు విమర్శించారు. ఎన్టీఆర్ జిల్లాలో దళిత యువకుడిపై జరిగిన దాడికి నిరసనగా, ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఆదేశాలతో ఆదివారం నగరంలోని వీఆర్సీ కూడలిలో అంబేద్కర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జన్ని రమణయ్య, మాతంగి కృష్ణలు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ, బీసీలు నా వాళ్ళంటూ నమ్మించి అధికారంలోకి వచ్చిన జగన్ నేడు వారిపైనే వైసీపీ నేతలు దాడులకు పాల్పడుతుంటే చూస్తూ ఊరుకోవడం దారుణమన్నారు. అధికార పార్టీల నేతలు దళితులపై రెచ్చిపోయి దాడులు చేస్తుంటే, వైసీపీ సామాజిక సాధికార న్యాయ బస్సుయాత్ర చేసే హక్కు ఎక్కడుందన్నారు. గతంలో దళితులపై ఎన్నడూ దాడులు జరగలేదని, జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత దళితులపై దాడులు విపరీతంగా పెరిగిపోయాయన్నారు. ఎక్కడపడితే అక్కడ దళితులపై దాడులు జరుగుతుంటే ప్రజా ప్రతినిధులైన ఎమ్మెల్యేలు, మంత్రులు, ఎంపీలు ఏమి చేస్తున్నారని ప్రశ్నించారు. దళితులపై దాడులు రాష్ట్రంలో నిత్యకృత్యమైపోయాయని వారు ఆవేదేన వ్యక్తం చేశారు. దళిత మహిళల ఆత్మగౌరవానికి భంగం కలిగించడంలో ఏపీ మొదటిస్థానంలో ఉందని నేషనల్ క్రైమ్ రికార్డ్సు బ్యూరో స్పష్టం చేసిందని తెలిపారు. జగన్ అధికారంలోకి వచ్చిన నాలుగున్నరేళ్ళలో 6వేలకు పైగా దళితులపై దాడులు జరిగాయని వారు వెల్లడించారు. రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీలపై దాడి చేసిన వారిపై ఇప్పటి వరకు చట్టపరమైన చర్యలు తీసుకోకపోవడం సిగ్గుచేటన్నారు. రానున్న ఎన్నికల్లో దళితులందరూ సంఘటితమై జగన్‌ని గద్దె దించుతామని వారు హెచ్చరించారు. రాష్ట్ర ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు నావూరు శైలేంద్రబాబు, బద్దెపూడి నరసింహగిరి, నెల్లూరు రూరల్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు ఉయ్యాల జగన్‌మోహన్, కనపర్తి గంగాధర్, ఊటుకూరు దత్తాత్రేయ, వాదనాల వెంకటరమణ, దారా మల్లి, నందిపాటి ఇజ్రాయెల్, శేషు, రవితేజ, మలాకి, శ్యామ్, సుభాష్, చల్లా భాస్కర్, మారుతి, రాజశేఖర్, వెంకటరమణ (చిన్ని) తదితరులు పాల్గొన్నారు.

## టిడిపిమండల విస్తృతస్థాయి సమావేశం



**వింజమూరు,నవంబర్5,ప్రభాతవార్త :** వింజమూరులోని విఆర్ ఫంక్షన్‌ప్లాజాలో ఆదివారం తెలుగుదేశంపార్టీ మండల స్థాయి విస్తృతస్థాయి సమావేశం కన్వీనర్ గొంగటి రఘునాధరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా గొంగటి రఘునాథరెడ్డి, దంతులూరి వెంకటేశ్వరరావ్, గురజాల వెంకటరమణయ్య, చల్లా వెంకటేశ్వర్లు, గూడా నరసారెడ్డిలు మాట్లాడుతూ మండలంలో 1నుండి ప్రారంభమైన బాబు ష్యూరిటీ-భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమం డిసెంబర్ 15వ తేదీ వరకు జరుగుతుందన్నారు. రాజమండ్రిలో జరిగిన మహానాడు కార్యక్రమంలో తెలుగుదేశంపార్టీ విడుదల చేసిన ఆరు హామీలను ఇంటింటికి తిరిగి వివరిస్తూ చంద్రబాబు నాయుడుపై రాష్ట్ర ప్రభుత్వం కక్షసాధింపులలో భాగంగా పెడుతున్న కేసుల గురించి ప్రతి ఒక్కరికి తెలియజేయాలన్నారు. మండలంలోని అన్ని పంచాయతీల టిడిపి నాయకులు , కార్యకర్తలు పార్టీ ఆదేశించిన కార్యక్రమాలను విజయవంతం చేయాలన్నారు. రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని ప్రతి ఒక్కరూ నిబద్ధతతో పనిచేసి 2024 ఎన్నికల్లో టిడిపిని అధికారంలోకి తీసుకువచ్చేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు . ఇటీవల చంద్రబాబు నాయుడు బెయిల్‌పై వచ్చిన సందర్భంగా జలదంకి మండలంలో ప్రశాంత వాతావరణంలో ఉదయగిరి మాజీ ఎమ్మెల్యే బొల్లినేని వెంకటరామారావ్ శాంతియుతంగా సంబరాలు జరుపుతుంటే అక్కడ విధులు నిర్వహిస్తున్నఎస్ఐ నియంత ధోరణితో వ్యవహరించి దేశం నేతలపై విరుచుకుపడి వారిపై కేసులు పెట్టడం ప్రజాస్వామ్యానికి సంకెళ్ళు వేసినట్లు ఉందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వ హయాంలో అరాచక పాలన నడుస్తుందన్నారు. కనీసం సంతోషం, సంబరాలు , నిరసన తెలియజేసే హక్కులు కూడా ఈ రాష్ట్రంలో ప్రజలకు లేకుండా పోయాయన్నారు. ఈప్రభుత్వ పాలన చూస్తే ప్రజలు ప్రజాస్వామ్య పాలనలో ఉన్నారా లేదా అన్న అనుమానం కలుగుతుందన్నారు. ఎమ్మెల్యేగా బొల్లినేని రామారావు ఉన్న సమయంలో నియోజకవర్గంలో ప్రతిపక్ష నేతలను ఎక్కడ కూడా వేధించిన దాఖలాలు లేవన్నారు. ఈ విషయాన్ని ప్రస్తుత పాలక పక్ష నేతలు గుర్తిస్తే బాగుంటుందనా న్నారు. 2024 ఎన్నికల్లో ఉదయగిరి నియోజకవర్గంలో టిడిపి జెండాను రెపరెపలాడించేందుకు ప్రతి కార్యకర్త గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పనిచేయాలన్నారు. ఇప్పటికే టిడిపి మానిఫెస్టోకు ప్రజలనుంచి అపూర్వ స్పందన వస్తుందన్నారు. రాష్ట్రంలో వైసిపి అరాచక పాలనలను ప్రజాస్వామ్య వాదులు ఖండించాలన్నారు .కోడూ రు నాగిరెడ్డి, మంచాల శ్రీనివాసులునాయుడు, ఓంకారం వేణుగోపాల్, చెరుకూరు వెంకటేశ్వర్లు, గురజాల వాసునాయుడు, షేక్ మహబూబ్‌బాషా, పాములపాటి మాల్యాద్రి, అంకి పెద్దన్న , ఎరుకలనాయుడు, నా గిరెడ్డి, రాఘవరెడ్డి, ఆరికొండ శ్రీనివాసులు, తిరుపతాచారి, కొండపల్లి వెంకటేశ్వర్లు , పల్లా అంకయ్య, వెం కట్రావ్, బాదుల్లా, గణపం సుదర్శన్‌రెడ్డి, ఏగినేని శ్రీనివాసులునాయుడు, పెద్దేటి చెన్నయ్య, రవి తదిత రులు పాల్గొన్నారు.

## అయ్యప్పస్వాముల నిరసన



**వింజమూరు,నవంబర్5,ప్రభాతవార్త :** ఆత్మకూరు పట్టణంలోని మెకానిక్‌షాపులో పనిచేస్తున్న వినయ్ అనే అయ్యప్పమాలదారుడిపై కొందరు దాడి చేయగా వినయ్ మనస్థాపానికి గురై బుచ్చిరెడ్డి పా ళెంలో ఆత్మహత్య చేసుకున్న విషయం విదితమే. కాగా వింజమూరులో వినయ్ ఆత్మహత్యకు కార ణమైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. మాలదారణ చేశాడన్న విషయాన్ని కూడా గమనించకుండా విచక్షణా రహితంగా దాడి చేయడం అమానుషమని, వారి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో అయ్యప్ప భక్తులు పాల్గొన్నారు.